RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 181 | గురువారం, 23 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

### అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ

## ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- పంట వేసినా వేయకున్నా రైతు భరోసా..
- భూమిలేని కూలీకి 12,000
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కరీంనగర్

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు

### ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!



- మణిపూర్‌లో కీలక పరిణామం...
- బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న నితీశ్ కుమార్ పార్టీ
- బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న జేడీయూ
- తమ ఏకైన ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉంటాడన్న రాష్ట్ర జేడీయూ అధ్యక్షుడు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిపై వేటు
- అలాంటిదేమీ లేదంటూ జేడీయూ అధినాయకత్వం వివరణ
- మరోసారి చర్చనీయాంశంగా మారిన నితీశ్ కుమార్ వైఖరి




### నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు

## హైకోర్టు అనుమతి

- ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయం
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టుకు బీఆర్ఎస్
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ధర్నాకు అనుమతి

### రైతు బంధులో

# రాబందులు




హైదరాబాద్

రియల్ ఎస్టేట్ వెంచర్లు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, రాళ్ల గుట్టలు, మట్టిదిబ్బలు, మట్టి క్వారీలు, వడ్ల మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు, బీడు భూములు.. కావేవి రైతుబంధుకు అనర్హం అని కొందరు ఘనాపాటీలు నిరూపించారు. చక్కగా ఏళ్లకు ఏళ్లు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పొందారు. 'రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి, వాటిని తీర్చలేక ఆగం కావొద్దు.. సాఫీగా సాగు చేసుకోవాలి..' అన్న సంకల్పంతో గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. తద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసింది. కానీ.. రాజకీయ నేతల 'అండ దండలు', అధికారుల 'సహాయ సహకారాల'తో కొందరు సాగులో లేని భూములకు పట్టాలు చేయించుకున్నారు. వారి ఖాతాల్లో సుమారు రూ.10 కోట్లకు పైగా జమ -



### ఆప్ మధ్యతరగతి

## మేనిఫెస్టో

- మధ్య తరగతి ప్రజల కోసం 'ఆప్' ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్
- 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య చికిత్స
- ప్రస్తుతం ఉన్న పథకాలను విస్తృతపరచడంతో పాటు మధ్యతరగతి ప్రజానీకంపై మరింత దృష్టి పెడతామని హామీ
- గత 75 ఏళ్లలో ఒక పార్టీ తరువాత మరొకటి అధికారంలోకి వచ్చినప్పటికీ మధ్యతరగతి వారు అణచివేతకు గురవుతున్నారు



## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...
- 8 మంది దుర్మరణం!
- పుష్పక్ ఎక్స్ ప్రెస్ ట్రైన్‌లో మంటలు చెలరేగాయన్న వదంతులతో భయాందోళనలకు గురై చైన్ లాగి కిందికి దిగిన ప్రయాణికులు
- పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్ వేగంగా దూసుకొచ్చిన కర్ణాటక ఎక్స్ ప్రెస్

### హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్

# కొత్త టెక్ సెంటర్

- హైటెక్ సిటీలోని కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్ రెడ్డిని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో
- దావోస్‌లో రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో భేటీ
- హైటెక్ సిటీలో కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తోన్న హెచ్‌సీఎల్ టెక్
- ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను కోరిన గ్లోబల్ సీఈవో
- తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి



సింగపూర్

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ చర్చలు జరిపారు. ఈ క్రమంలో వారి మధ్య ఎంవోయూ కుదిరింది. దీంతో వచ్చే నెలలో హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్స్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణయంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇక తెలంగాణలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు.



### గ్రామసభలను చూస్తే.. ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది

- ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారు
- గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో పీకేస్తున్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును దగ్గర నుంచి గమనిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నిన్న, ఇవాళ్టి గ్రామసభలను చూస్తే కాంగ్రెస్ ప్రజాపాలన తీరు ఏమిటో తెలిసిపోతోందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారని కేటీఆర్ తెలిపారు. గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో -

# సంపాదకీయం

## తీరానికి 'మారిటైం' ముప్పు!

అభివృద్ధికోసమంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మారిటైం పాలసీ తీరప్రాంతానికి ముప్పుగా మారుతుందన్న ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. తీర ప్రాంతం నుండి 100 కిలోమీటర్ల దూరాన్ని పోర్టు ప్రాక్సిమల్ ఏరియా (పోర్టు సన్నిహిత ప్రాంతం)గా గుర్తించడం, ఆ ప్రాంతమంతా పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యటకం, పోర్టు సిటీలు, సిఇజడ్‌లు, ఎస్‌ఇజడ్‌లను ఏర్పాటు చేస్తామని పేర్కొన డం దీనికి కారణం. వీటికోసం అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా భూసేకరణ చేస్తామని మారిటైం పాలసీలో చెప్పడం గమనార్హం. తీర ప్రాంత జిల్లాల్లోని 70 నుండి 90శాతం భూమి ఈ పరిధిలోకి వస్తోంది. దీంతో తీర ప్రాంతంలోని గ్రామాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాంతంలో అత్యంత కీలకమైన వ్యవసా యరంగం పరిస్థితి కూడా ఇంతే! పర్యావరణ రీత్యా అత్యంత కీలకమైన మడ అడవులను, ఉప్పు భూములను కార్పొరేట్ సంస్థలు తమకు అప్పగించాలని కోరుతున్న నేపథ్యంలో సిఆర్‌జడ్ నిబంధనల ప్రస్తావనే లేకుండా పాలసీని రూపొందించడం అనేక సందేహాలకు దారి తీస్తోంది. తీరంలో అత్యంత కీలకమైన మత్స్యకారుల గురించి, వారి జీవన భద్రత గురించి కూడా పాలసీలో లేదు.స్వర్ణాంధ్ర విజన్ 2047లో పది సూత్రాల్లో గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్ అంశాన్ని చేర్చి రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి మారిటైం క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం పేర్కొంది. ఈ విజన్‌కు రూట్ మ్యాప్‌గా కేంద్రం రూపొందించిన అమృత్ కాల్ విజన్ 2047 ఆధారంగా మారిటైం పాలసీని రాష్ట్రప్రభుత్వం రూపొందించింది. తీరం నుంచి వంద కిలోమీటర్లు పోర్ట్ ప్రాక్సిమల్ ఏరియా (పోర్టు సన్నిహిత ప్రాంతం)గా గుర్తించడం ఈ పాలసీలో అతి ముఖ్యమైన అంశం. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు, పోర్టు సిటీల నిర్మాణానికి, కోస్టల్ ఎకనమిక్ జోన్ (సిఇజడ్), స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్‌ఇజడ్), లాజిస్టిక్ పార్క్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్స్, ఫ్రీ ట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్స్ (ఎఫ్‌టిడబ్ల్యుజడ్), ప్రైవేట్ ఫ్రైట్ టెర్మినల్స్(పిఎఫ్‌టి) వంటి వాటిని ఏర్పాటు చేయడంతోపాటు, తీరప్రాంతంలో మారిటైం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు టూరిస్ట్ నోడ్స్, వాటర్ పార్కులు, షాపింగ్ ఏరియాలు, ఫ్లోటెల్స్ (బోట్‌లలో నిర్వహించే హొటల్స్), మెరినాస్, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు వంటివి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పోర్ట్‌లు, పోర్ట్ ఆధారిత పరిశ్రమల కోసం ఎపి మారిటైం బోర్డు, ఎపిఐఐసి ప్రస్తుతం అమలులో ఉన్న భూసేకరణ విధానాల్లో భూములను సేకరిస్తాయని స్పష్టం చేశారు. పోర్ట్ సిటీల కోసం అవసరమైన భూములను భూసమీకరణ విధానంలోను, పట్టణ ప్రాంతాల్లో అమల్లో ఉన్న భూసేకరణ విధానాలను అనుసరించి భూములు తీసుకోనున్నట్లు ఈ పాలసీలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతిపాదిత పోర్ట్ ప్రాక్సిమల్ ఏరియాను పరిశీలిస్తే ఉమ్మడి జిల్లాల ప్రకారం రాయలసీమలో ఉన్న కడప, అనంతపురం, కర్నూలు మినహా మిగిలిన 9 జిల్లాల్లోని 70 నుంచి 90 శాతం భూమి దీని పరిధిలోకి వస్తుంది. రాష్ట్రంలో దాదాపు 60 శాతం భూభాగం పిపిఎ పరిధిలో ఉంటుంది. ప్రతిపాదిత ప్రాంతంలో ప్రజలు వారి సొంత భూముల్లో చేపట్టే అభివృద్ధి పనులపై కూడా ప్రభుత్వం పలు రకాల ఆంక్షలు విధించే అవకాశం లేకపోలేదు. ఇంత పెద్ద మొత్తం భూములు పణంగా పెట్టినా పిపిఎ ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయదు. పి4 పద్ధతిలో ప్రజల భాగస్వామ్యం పేరుతో ప్రైవేటు వారి చేతుల్లో పెట్టనుంది. దీని వల్ల ఇటు ప్రభుత్వానికి గాని, అటు ప్రజలకుగాని అధికారం లేకుండా ప్రైవేటు సంస్థలకే కట్టబెడతారు. తీర ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్) నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. పాలసీలో ఈ అంశాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రంలో విశాఖ మేజర్ పోర్టు, గంగవరం, కాకినాడ డిప్ వాటర్, కాకినాడ యాంకరేజ్, రవ, కృష్ణపట్నం పోర్టుల్లో ప్రస్తుతం ఎగుమతులు, దిగుమతులు కొనసాగుతుండగా, మూలపేట, కాకినాడ గేట్ వే, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. రెండు దశల్లో 10 హార్బర్లను నిర్మించేందుకు పనులు కొనసాగుతున్నాయి. అయితే, తీర ప్రాంతంలో ఇప్పటికే పలు ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాల సేకరణ చేసింది. వీటిలో కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన విశాఖ %-% చెన్నరు ఇండిస్టియల్ కారిడార్‌లో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పైడిభీమవరం, భీమునిపట్నం, అచ్యుతాపురం, నక్కపల్లిల్లో 11,300 ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో 10 వేల ఎకరాలు, కృష్ణా జిల్లా కంకిపాడు, గన్నవరం ప్రాంతంలో 5,500 ఎకరాలు, చిత్తూరు జిల్లా ఏర్పేడు, శ్రీకాళహస్తిలలో 9,280 ఎకరాల్లో నోడ్‌ల కోసం భూమిని సేకరించారు. మరోవైపు మచిలీపట్నం పోర్టు కోసం గతంలో టిడిపి ప్రభుత్వం 12 వేల ఎకరాల ప్రైవేటు భూములు, అదనంగా మరో 16 వేల ప్రభుత్వ భూములకు పూలింగ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం తీర ప్రాంతాల్లో వాన్‌పిక్ ప్రాజెక్టు కోసం 22 వేల ఎకరాలను సేకరించారు. వీటిలో కొన్ని ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు భూములు ఉన్నాయి. కృష్ణపట్నం పోర్టుకోసం తొమ్మిది వేల ఎకరాల ప్రైవేటు భూములను రైతుల నుంచి సేకరించారు. రామయపట్నం పోర్ట్, బిపిసిఎల్ ప్రాజెక్టుకు, ఇంటో సోలార్ ప్రాజెక్టుకు మొత్తం 11,850 ఎకరాలు సేకరిస్తున్నారు. వీటిలో వేలాది ఎకరాల భూములు వినియోగించకుండా నిరుపయోగంగా ఉన్నాయి. తాజాగా మారిటైం పాలసీలో కోస్టల్ ఎకనా మిక్ జోన్‌ల కోసం 2 నుంచి 3 వేల ఎకరాల్లో కనీసం రెండింటిని విజన్ 2047 డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు, అవసరాన్ని బట్టి అదనంగా ఎన్ని అవసరమైనా సిద్ధం చేసే అవకాశం ఉంది. ఎస్‌ఇజడ్‌లు, పోర్ట్ సిటీలు, వేర్ హౌసింగ్ జోన్‌లు, ఇన్‌లాండ్ వాటర్ వే అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల్లో భాగంగా సోలార్, విండ్, టైడల్ ఎనర్జీ ప్రాజెక్టులు, వీటికి కావాల్సిన రోడ్లు, కాల్వలు, రైల్వే లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలకు భూములు వేలాది ఎకరాల భూములు ఎపిఎంబి, ఎపిఐఐసి సేకరిస్తాయని పాలసీలో ప్రభుత్వం తెలిపింది.


# ఉమ్మడి పౌరస్మృతి



ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో దేశానికి లౌకిక పౌరస్మృతి కావాలని ప్రకటించడం ఒక విరోధాభాసలా కనిపిస్తున్నది. ఎందుకంటే, మతపరమైన రాజకీయాలకు పెట్టింది పేరైన బీజేపీ నేతగా, హిందూత్వ అతివాదిగా పేరొందిన ప్రధాని లౌకికవాదం గురించి మాట్లాడటం విచిత్రమే మరి. ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో దేశానికి లౌకిక పౌరస్మృతి కావాలని ప్రకటించడం ఒక విరోధాభాసలా కనిపిస్తున్నది. ఎందుకంటే, మతపరమైన రాజకీయాలకు పెట్టింది పేరైన బీజేపీ నేతగా, హిందూత్వ అతివాదిగా పేరొందిన ప్రధాని లౌకికవాదం గురించి మాట్లాడటం విచిత్రమే మరి.బీజేపీ ఇదివరకటి ఉమ్మడి పౌరస్మృతి నినాదానికి ఇది లౌకిక తొడుగు వేయడమే తప్ప మరొకటి కాదని భావించాలి. ఉమ్మడి పౌరస్మృతి విషయమై దేశంలో ఏకాభిప్రాయం లేకపోవడం, ముఖ్యంగా లౌకికవాదులంటూ బీజేపీ ఈసడించుకునే ప్రస్తుత 'ప్రధాన మిత్రపక్షాలు' దానికి అంగీకారం తెలపడం అసాధ్యం కావడం నేపథ్యంలో మోదీ ఈ కొత్త పదబంధాన్ని సృష్టించారు! అందుకే ఉమ్మడి పౌరస్మృతి విధానానికి మద్దతు కూడగట్టుకోవడంలో భాగంగానే ప్రధాని సరికొత్త రూపంలో ఆ నినాదాన్ని ప్రజల ముందు లేదా రాజకీయ పార్టీల ముందు ఉంచడానికి ప్రయత్నించారని భావించవచ్చు. ఎన్డీయే ప్రధాన మిత్రపక్షాలైన టీడీపీ, జేడీయూ పార్టీలు బీజేపీ మతపరమైన ఎజెండాకు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపే అవకాశాలు అంతంతమాత్రమేననేది తెలిసిందే. ఇది పరస్పర అవసరాల ఆధారంగా ఏర్పడిన పొత్తు కావడమే అందుకు కారణం. ప్రధాని చేసిన లౌకిక పౌరస్మృతి ప్రతిపాదనపై జేడీయూ, టీడీపీ స్పందనలు ఊహించిన విధంగానే ఉన్నాయి. 2017లో కేంద్రానికి నితీశ్‌కుమార్ రాసిన లేఖనే పౌరస్మృతిపై తమ ప్రవచిత విధానమని జేడీయూ అంటున్నది. విస్తృతస్థాయి సంప్రదింపులు, ఏకాభిప్రాయ సాధన తర్వాతనే పౌరస్మృతి మార్పు గురించి నిర్ణయం జరగాలని ఆ లేఖలో నితీశ్ పేర్కొన్నారు. కాగా, ఇంకా ఈ అంశంపై సంప్రదింపులు జరగాల్సి ఉందని టీడీపీ స్పష్టం చేసింది. ఉమ్మడి పౌరస్మృతి అయినా, లౌకిక పౌరస్మృతి అయినా ముందుగా విస్తృతస్థాయి సంప్రదింపులు జరగాలనేదే తమ అభిమతమని టీడీపీ అంటున్నది. కేంద్రం తెచ్చిన వివాదాస్పద వక్ఫ్ చట్టాన్ని టీడీపీ సమర్థించినప్పటికీ దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని సూచించడం గమనార్హం. మైనారిటీల విషయంలో ఎన్డీయేలోని ప్రాంతీయ పార్టీల విధానం, బీజేపీ విధానం ఒకేవిధంగా లేదనడానికి ఇదే నిదర్శనం. ఈశాన్య ప్రాంతానికి చెందిన బీజేపీ మిత్రపక్షాలు కూడా ఉమ్మడి పౌరస్మృతికి వ్యతిరేకమనేది ఇక్కడ గుర్తుంచుకోవాలి. 1996 నుంచి వరుసగా ఎన్నికల మ్యానిఫెస్టోల్లో ఉమ్మడి పౌరస్మృతి గురించి బీజేపీ ప్రస్తావిస్తూ వస్తున్నది. ఉమ్మడి పౌరస్మృతిపై అన్ని పక్షాల, అదేవిధంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు 22వ లా కమిషన్ నిరుడు ఒక నోటిఫికేషన్ జారీచేసింది. అంతకుముందు వేసిన 21వ లా కమిషన్ 2018లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉమ్మడి పౌరస్మృతి అవసరం కాదు, వాంఛనీయమూ కాదని చెప్పడం విశేషం. అయితే ప్రధాని మోదీ మాత్రం గత 75 ఏండ్లుగా దేశం మతపరమైన పౌరస్మృతి కిందే ఉన్నదని, ఇక ఇప్పుడు లౌకిక పౌరస్మృతి వైపు మళ్లాల్సిన సమయం ఆసన్నమైందని ఎర్రకోట ప్రసంగంలో చెప్పడం గమనార్హం. రాజ్యాంగంలోని లౌకికవాద విలువల్ని కాపాడేందుకే ఉమ్మడి పౌరస్మృతి స్థానంలో లౌకిక పౌరస్మృతిని తీసుకువస్తున్నట్టు బీజేపీ నేతలు అంటున్నారు. నిజానికి ఉమ్మడి పౌరస్మృతి బీజేపీ, సంఘ్ పరివార్ మూల సిద్ధాంతాల్లో ఒకటి. సొంత బలం లేక మిత్రపక్షాల మీద ఆధారపడే పరిస్థితి రావడం వల్లే ప్రస్తుతం బీజేపీ భాష చాలా వరకు మారిందని అర్థమవుతున్నది. బీజేపీ మాట మారినట్టు పైకి కనిపిస్తున్నప్పటికీ లోపల అసలు విషయం ఉమ్మడి పౌరస్మృతేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు!

# ఆదర్శనేత సుందరయ్య

పుచ్చలపల్లి సుందరయ్య తెలుగునాట ప్రభవించిన ఆదర్శనేతల్లో అగ్రగణ్యుడు. జీవిత సర్వస్వాన్ని పీడిత ప్రజా విముక్తికీ, స్వాతంత్ర్యం, సామ్యవాదాలకూ ధారవోసిన త్యాగధనుడు. ప్రజా సంఘాల నిర్మాణంలో, విప్లవ పోరాటాల్లో, చట్టసభల్లో, అధ్యయనంలో, కార్యాచరణలో అన్నిటా తనదైన ప్రత్యేకత చాటుకున్న ఆదర్శమూర్తి. ఎందరో యోధులను తీర్చిదిద్దిన విశ్వవిద్యాలయం వంటి విశిష్టత ఆయనిది. నిష్కళంక జీవితం గడిపిన ఆ మహనీయుడి చరిత్ర సదా స్ఫూర్తిమంతం.




నెల్లూరు జిల్లా అలగానిపాడులో 1913 మే ఒకటో తేదీన జన్మించారు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి. పేరులో కులం తెలిపే పదాన్ని తొలగించుకుని సుందరయ్యగా మార్చుకున్నారు. కలవారింట పుట్టినా నిరాడంబరత్వం, తాను నమ్మిన విషయాలను పట్టుదలగా అనుసరించడం చిన్ననాడే అలవడ్డాయి. ఆరేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయాడు. ప్రాథమిక విద్య సొంతూరులో వీధి బడిలో పూర్తి చేశాడు. తరువాత అక్కయ్య వాళ్ల ఇంటివద్ద ఉంటూ తిరువళ్లూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు,బెంగళూరులో చదివాడు సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొన్నందుకు తంజావూరులోని బోస్టల్ స్కూలు జైలులో శిక్ష అనుభవించారు. అజ్ఞాత కమ్యూనిస్టు అమీర్ హైదర్ ఖాన్ రహస్య కలయికతో కాంగ్రెస్‌లో పనిచేస్తూనే దక్షిణాదిలో కమ్యూనిస్టు బీజాలు నాటారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1934 నుంచే ఆంధ్రలోని పలు జిల్లాల్లో తిరుగుతూ కాంగ్రెస్‌లో అతివాదులుగా ఉన్నవారితో, కాంగ్రెస్‌లో పనిచేస్తూ జైలుకు వెళ్లినవారితో, జైళ్లలో విప్లవకారులతో సంబంధాలున్న యువకులతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించారు. 1934లో విజయవాడలో జరిగిన రహస్య సమావేశంలో సుందరయ్య కార్యదర్శిగా ఏడుగురితో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది. కొద్దికాలంలోనే సుందరయ్యను అరెస్టు చేయడంతో పోలేపెద్ది నరసింహమూర్తిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 1937 నాటికే కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉంటూ ఆంధ్రలో పార్టీ బాధ్యతలను చూసేవారు సుందరయ్య. 1938 జూన్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ రెండో మహాసభలోనూ సుందరయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడో రాష్ట్ర మహాసభ తరువాత ఆయన అఖిల భారత కేంద్రం నుంచి బాధ్యతలు నిర్వర్తించడం ప్రారంభించారు. తర్వాతి కాలంలో జరిగిన చారిత్రాత్మక తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి సారథ్యం వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తికోసం సాగిన ఆ పోరాటంలో తెలంగాణలో నాలుగు వేల మంది, కోస్తా ఆంధ్రలో 400 మంది అమరులయ్యారు. ప్రజలకు పది లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగింది. 1952 ఎన్నికల్లో మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో కాంగ్రెస్ కన్నా కమ్యూనిస్టు పార్టీ ఒక్క సీటు అదనంగా తెచ్చుకుంది. 1953 ఎన్నికల్లో మద్రాసు శాసనసభ నుంచి సుందరయ్య రాజ్యసభకు ఎన్నికయ్యారు. ప్రభుత్వం గుర్తించిన ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఒక ప్రజా ప్రతినిధిగా చట్ట సభల ముందుకు వచ్చే ప్రతి సమస్యపైన క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్చలన్నింటిలోనూ ఆయన పాల్గొనేవారు. రాజ్యసభలో రెండేళ్లే పనిచేసినా ఆయన ప్రసంగాలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచాయి. ఒకసారి న్యాయశాస్త్రానికి సంబంధించిన క్లిష్టమైన క్లాజులతో నిండి ఉండే 'క్రిమినల్ లా' సవరణ బిల్లుపై ప్రసంగించి న్యాయశాస్త్ర కోవిదులను ఆశ్చర్యచకితులను చేశారు. ఆయన అధ్యయనశీలత అలాంటిది. 'కేంద్ర బడ్జెట్లు', 'ఆహార సంక్షోభం', కార్మికోద్యమాలు-నాయకులపైన ఉక్కుపాదం మోపే 'ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం', 'భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు', 'ఆంధ్రరాష్ట్ర నిర్మాణం', 'భారత ప్రభుత్వ విదేశాంగ విధానం' వంటి వాటిపై పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలు చారిత్రాత్మకంగా నిలిచాయి. తరువాత ఆయన గన్నవరం నుంచి రెండుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఓ మారు ప్రతిపక్ష నాయకుడుగా పనిచేశారు. ఉద్యమ అవసరాలను బట్టి ఆయన అనేక పుస్తకాలూ రాశారు. నదీ జలాలకు సంబంధించి రాసిన 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం' పుస్తకం ఈనాటికీ జల వనరులకు సంబంధించిన అధ్యయనశీలురకు ఒక కరదీపిక. తెలంగాణా ఫ్యూడల్ భూస్వాముల దొరతనాన్ని అంతం చేసిన రైతాంగ సాయుధ పోరాటానికి దారితీసిన పీడనా పద్ధతులపైనా, ప్రజాతంత్ర వ్యవస్థ సాధన కోసమూ ఆశయసిద్ధిగలవారు ఏ విధంగా పోరాడగలరో కళ్లకు కట్టినట్లు 'వీర తెలంగాణ విప్లవ పోరాటం %-% గుణపాఠాలు' అనే మహోజ్వల గ్రంథాన్ని రాశారు. ఆయన రాసిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' పుస్తకం తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పథ నిర్దేశం చేసింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రశంసించిన పుస్తకమది. భూ సమస్యపై అవగాహనకు క్షేత్రస్థాయిలో అధ్యయనమూ, సర్వే జరిపి రాసిన 'గ్రామీణ పేదలు %-% భూ పంపకం' పుస్తకం ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధాలు ఏ రీతిగా ఉన్నదీ విదితం చేస్తుంది. రాజకీయాలే కాదుబీ సాహిత్య సాంస్కృతిక రంగాలపైనా ఆయనకు స్పష్టమైన భావాలు ఉండేవి. కమ్యూనిస్టు పార్టీలో రివిజనిజం తలెత్తడంతో పార్టీలో చీలిక అనివార్యమైంది. జాతీయ కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన 32 మంది సభ్యులు తెనాలిలో కన్వెన్షన్ జరిపారు. 1964 నవంబరు 7న కలకత్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) %-% సిపిఐ(ఎం) ఆవిర్భవించింది. సుందరయ్య అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1967లో నక్సలిజం రూపంలో పార్టీలో తలెత్తిన విచ్ఛిన్నత నుంచి పార్టీని కాపాడారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత ఆయన ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ నిర్మాణంలో పాల్గొన్నారు. 1978లో గన్నవరం నుంచి మూడోసారి శాసనస భ్యుడుగా ఎన్నిక య్యారు. సిపిఐ(ఎం) రాష్ట్ర సారథ్యం స్వీకరించి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రంలో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలను నిర్మించారు. కృష్ణానదిలో అఖిలపక్ష బహిరంగసభ నిర్వహించి రాష్ట్రంలో పెద్ద ప్రజా కదలిక తెచ్చారు. 1982లో సిపిఐ(ఎం) 11వ జాతీయ మహాసభ, కృష్ణానదిలో పది లక్షల మందితో జరిగిన బహిరంగ సభ రాష్ట్రంలో పార్టీ నిర్మాణానికి, ప్రజా పోరాటాలకు పెద్ద ఊపు తెచ్చింది. సుందరయ్య 1985 మే 19న కన్నుమూశారు. ఆ మహనీయుడి పార్థివ దేహాన్ని లక్షలాది ప్రజల అశ్రుతర్పణాల మధ్య కృష్ణానదీమతల్లి తన గర్భంలో దాచుకుంది.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**- ఎన్ క్రాంతికుమార్ పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు**
**- కే వెంకటేష్ పిడిఎం రాష్ట్ర కార్యదర్శి**



2024 జనవరి నుండి నేటి వరకు 300 మందికి పైగా ఆదివాసులను, మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపడం, వందలాది మందిపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధించడం, నాలుగు వందలకు పైగా సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ తదితర భద్రత బలగాల క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలను పెద్ద ఎత్తున భయప్రాంతానికి లోన్ చేస్తున్న చర్యలు ప్రజలు ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాము. అధికార మార్పిడి జరిగి 75 ఏళ్లు దాటిన ఈ దేశ ప్రజలకు కూడు, గుడ్డ,నీడ లాంటి కనీస అవసరాలు నెరవేరక వివిధ రకాల పోరాటాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉంటే, వారికి ఉన్న సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయక పోగా, మావోయిస్టులను, తీవ్రవాదులు అని, రకరకాల పేర్లతో భద్రత బలగాల ద్వారా అలిచివేతను ప్రయోగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ లాంటి వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కబలిస్తూ, ఈ దేశాన్ని కార్పొరేట్ భారత్ గా చేయాలని ఉవిళ్ళుతున్న బిజెపి పార్టీ, ప్రజలంటే ఆదానీ, అంబానీ వాళ్ళ దృష్టిలో కనిపించడం ఆశ్చర్యం కాదు, ఈ జనవరి నుండి ఇప్పటివరకు 40 మంది పైగా మావోయిస్టులని నిర్మూలించామని, మావోయిజంపై ఇది గొప్ప ముందంజని అమీషా హర్షణ వ్యక్తం చేయటం, నడవలేని స్థితిలో కర్రలు పట్టుకున్న మావోయిస్టు నాయకుడు చలపతి లాంటి వాళ్లను నిర్ధాక్షణంగా చంపటం ఎలా సమర్థించుకోగలరు, పదుల సంఖ్యలో ఉన్న మావోయిస్టులను వేలాదిమంది చుట్టూ ముట్టి, డ్రోన్లు దాడులు, లాంచర్లు లాంటి అధునాతనమైన ఆయుధాలు ప్రయోగించి కాల్చి చంపటం నియంతృత్వం అవుతుందే గాని, ప్రజాస్వామ్యం ఎంత మాత్రం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాసిన రాజ్యాంగం ఈ దేశం ప్రజలకు భరోసా ఇస్తే, నేటి పాలకొల్లు అలిచివేతకు పాల్పడుతూ చట్టాలను ధిక్కరిస్తున్నారు, ఈ మారణకాండ నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు ముందుకు రావాలని కోరుతున్నాము.

# వర్తమాన కవి

పాముల బస్తీలో జన్మించి
పోతన సాహిత్యానికి ప్రేరేపితుడై
తెలుగు సంస్కృత సాహిత్యాలను పఠించి
ఉత్తమ కావ్య సృష్టి చేసెనే!

వీధిబడి నుంచి విశ్వవిద్యాలయానికి ఎదిగి
వర్ణ ధర్మాన్ని కలముచే బద్దలు కొట్టి
అట్టడుగు జనుల ఆవేదనను ఆవిష్కరించి
దళిత సాహిత్య చరితను మలుపు తిప్పెనే

నేనింకా నిషిద్ధ మానవుడ్ని అనుచు
తాడిత పీడితుల్ని జాగృతం చేస్తూ
తొలి దళిత కవితా సంకలనంలో
మొదటి పేజీ తానయ్యనే %ా

%నీ వెండి కాళ్ళ కడియాల ముందు
వెయ్యేళ్ల కావ్య నాయకలు వెలవెలబోయారని
దళిత జాతి స్త్రీ సౌందర్యాన్ని
నల్ల ద్రాక్ష పందిరిగా ఉభయ భాషల్లో రచించెనే

దళిత బతుకుల వెతలను
కొత్త గబ్బిలంచే మోయించి
సాహిత్య సాగరమున
మేలిమి ముత్యమై మెరిసెనే

నా అక్షరమే నా ఆయుధమనుచు
కథానాయకుడు జాషువా ప్రాశస్త్యము
పుష్కర కవితలలో తెలిపి
వర్తమాన కవి తానై వెలుగొందెనే

# రసాభాసగా వార్డు సభలు



చండూరు, జనవరి 22, తెలంగాణ సేన న్యూస్: చండూరు మున్సిపాలిటీ 4వ, 5వ, 6వ వార్డులలో అధికారులు బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డు సభలు రసాభాసగా మారాయి. ఈ సందర్భంగా గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ను అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రజలు ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 6వ వార్డు సభలో చేనేత పరిరక్షణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మాట్లాతూ అర్హుల జాబితా కాకుండా దరఖాస్తుదారుల పేర్లనే సభలో చదివి వినిపించడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకే జాబితాను చదివి వినిపిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇదే ఫైనల్ కాదని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రిమ్మనగూడ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో బుదవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, లబ్ధిదారుల ఎంపిక అర్హుల జాబితా గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి గజ్వేల్ మండల అధికారులు మరియు ,ఇందిరమ్మ కమిటీ సభ్యుల,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనల చెందాల్సిన అవసరం లేదు రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు ,విడతల వారీగా వస్తాయని నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయి అని అన్నారు. ప్రతిపక్షాలు చెబుతున్నటువంటి పుకార్లను ప్రజలు ఎవరు నమ్మరు 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని వాళ్లు కాళీ స్థలం ఉన్నవారికి ఏ ఒక్కరికి కూడా రూపాయి సాయం చేయని వారు ఈరోజు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంచి కార్యక్రమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు నాయకులు వార్డులలో అల్లరి చేయడానికి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కృష్ణ, ఏఓ నాగరాజు, ఏఈఓ మాధవి, గ్రామ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, టి ఏ రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కె సరళ రఘు, ఏ కవిత నాగరాజు, మాధవరావు, నారాయణస్వామి, ఎస్ రాజు, కే శ్రీనివాసరావు, ఎస్ వేణు,అడ్వకేట్ స్వామి, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారిత అవార్డు అందుకున్న సునీత రెడ్డి



హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియంలో సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 కార్యక్రమం బుదవారం అట్టహాసంగా నిర్వహించారు, సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు సునీత రెడ్డి ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళలకు సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని సినీనటి కవిత, మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, మానవసేవే మాధవసేవా అని లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి గజ్వేల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అందుకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నాకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

# అర్హులకు తప్పని తిప్పలు

- దరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ సర్కార్!
- ప్రజాపాలన కాదు ముమ్మాటికీ ప్రజావ్యతిరేక పాలన...
- రేవంత్ సర్కార్ పై గ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహం



చండూరు, జనవరి 22, తెలంగాణ సేన న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్నది ప్రజా పాలన కాదని ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక పాలన అని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం చండూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు అర్హుల జాబితా సిద్ధం చేయడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని, తెలంగాణ రాష్ట్రంలో ఈ పాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా తమ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమైనది.ఎన్నికల ముందు హామీలిస్తం అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలో పోలీసులు లేనిదే పాలన సాగేటట్టు లేదని మండిపడ్డారు.ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన పోలీసులు ఉండాల్సిందేనా?అని ప్రశ్నించారు చివరికీ గ్రామా సభలు కూడా పోలీసుల మధ్యే జరగాల అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి గౌడ్, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు ఆస్కాని శ్రీను సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత పై సోషల్ మీడియాలో వేధింపులు

- మహిళా కమిషన్ ను ఆశ్రయించిన జాగృతి సభ్యులు




హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : భారత జాగృతి రాష్ట్ర నాయకూరాలు దికొండ కవిత మేరు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బుద్ధాభవన్ లో మహిళా కమిషన్ కు వినతి పత్రం ను అందజేశారు. వేదికగా ఫోటో మార్ఫింగ్ చేసిన ఏఅరవింద్ అన్న ఆర్మీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోటో మార్ఫింగ్ చేసి వేదికగా ఏఅరవింద్ అన్న ఆర్మీ పేరుతో ఉన్న అకౌంట్ నుంచి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకురాలు స్మిత గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి విజయవంతం

# చేద్దాం మంజుల శ్రీరాములు



సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు అన్నారు, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో బుదవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం నిర్వహించడం జరుగుతుందని స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు

# మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం

- రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి
- ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ సిబ్బందితో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఏటూరు నాగారం గ్రామంలో వాహనదారులకు విద్యార్థులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధన ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న మండల అధికారులు, నాయకులు



జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్: జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న మిడ్జిల్ మండల అధికారులు మరియు నాయకులు ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మరియు యువ నాయకుడు సీతారాం నాయక్ దోనూర్ మాజీ ఎంపిటిసి రమేష్ నాయక్ గ్రామ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి మిడ్జిల్ మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సిద్ధార్థ గ్రామ స్పెషల్ ఇంచార్జ్ రవితేజ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పద్మారావు ను పరామర్శించిన కే టీ ఆర్, కవిత, తలసాని, అగ్ర నేతలు



సికింద్రాబాద్ : తన డెహ్రాడూన్ పర్యటనలో గుండె పోటుకు గురై, చికిత్స అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు మంగళవారం రాత్రి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బుధవారం మోండా మార్కెట్ టకార బస్తీ లోని ఆయన స్వగృహంలో శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను పెద్ద సంఖ్యలో నేతలు కలుసుకొని పరమర్శించారు. బీ. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయనను కలిసి పరామర్శించారు. డెహ్రాడూన్ లో పద్మరావు గౌడ్ ఆకస్మికంగా అస్వస్థతకు గురైన తీరు, వైద్యం అందించిన విధానాన్ని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని, కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కే. టీ. ఆర్.ఈ సందర్భంగా పద్మారావు కు సూచించారు. ఆయన త్వరగా కొలుకొని తిరిగి అన్నీ కార్యకలాపాలు సాధారణంగా చేపట్టాలని ఆకాంక్షించారు. పద్మారావు గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆయన త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీ. ఆర్. ఎస్. నేతలు డాక్టర్ దాసోజు శర్వాన్, బాల్క సుమన్ సలీం, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పరామర్శించారు

## నేత్రదానం మహాదానం - నంగునూరి సత్యనారాయణ



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు కొమురవెల్లి సాంబయ్య బుధవారం అకాల మరణం చెందారు వారి కుటుంబ సభ్యుల సమ్మతితో లయన్స్ క్లబ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు ఈ సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, ఒకరి నేత్రాలు నలుగురికి చూపులేని వారికి కంటి చూపు వస్తుందని, నేత్రాలను దానం చేయడానికి కొమురవెల్లి సాంబయ్య కుటుంబ సభ్యులు అంగీకరించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొమురవెల్లి శంకరయ్య, అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, రుక్మయ్య, నాగేంద్రం, కొమురవెల్లి సుధాకర్, వెంకటేష్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు

## హెూరేబ్ చిల్డ్రన్స్ ఆర్ఫనేజ్ అనాధ పిల్లల ఆశ్రమ భవనాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట లో హెూరేబ్ మినిస్ట్రీస్ వారు నిర్మించిన (హెూరేబ్ చిల్డ్రన్స్ ఆర్ఫనేజ్) అనాధ పిల్లల ఆశ్రమ భవనాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ జగద్గిరిగుట్ట హెూరేబ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనాధల పిల్లలకు ఆశ్రమంను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. నిరుపేద ప్రజలకు ఈ ఆశ్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి కృషి చేసిన సభ్యులు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెూరేబ్ మినిస్ట్రీస్ సభ్యులు మధుకర్ బైల్ల, సోను మధుకర్, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు

- ప్రపంచంతో తెలంగాణ పోటీ





దావోస్, తెలంగాణ సేన న్యూస్ : సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడాలన్నదే తెలంగాణ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్ లో జరిగిన "కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్" రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో కలిసి ఒకే వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పలు ప్రశ్నలపై మాట్లాడుతూ... "పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, అలాగే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో వేదికను పంచుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. మేము సరిహద్దులతో పాటు నదులు, కృష్ణా మరియు గోదావరి నీటిని కూడా పంచుకుంటున్నాం. ఈ నదులు మహారాష్ట్ర నుండి ప్రారంభమై, తెలంగాణలోకి ప్రవేశించి, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తాయి. అందువల్ల, మేం అభివృద్ధి సాధించడమే మా మొదటి ప్రాధాన్యత" అని శ్రీ రేవంత్ రెడ్డి వివరించారు. న్యూయార్క్, టోక్యో లాంటి నగరాల స్థాయికి హైదరాబాద్ రాజధానిగా ఉన్న తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడుతుంది. అభివృద్ధి బాటలో నడవడానికి తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో సుహృద్భావ సంబంధాలను కొనసాగిస్తుంది. కంప్యూటర్స్, టెలికాం రంగాల్లో శ్రీ రాజీవ్ గాంధీ గారు ప్రారంభించిన సంస్కరణలు, ఆ తర్వాత పీవీ నరసింహారావు సరళీకృత ఆర్థిక విధానాలతో ప్రపంచ దేశాలతో పోటీ పడే మార్గాన్ని చూపించారు. చంద్రబాబు గారు, రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రాన్ని, ముఖ్యంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన తీరు అసాధారణం.ఇప్పుడు, తెలంగాణ ప్రపంచ స్థాయి నగరాలతో, టోక్యో, సింగపూర్ వంటి నగరాలతో పోటీపడుతోంది. దేశీయ రాష్ట్రాలతో పోటీ పడటం కాకుండా చైనా ప్లస్ వన్ కంట్రీకి తెలంగాణ గమ్యస్థానంగా ఉంటుంది. దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న భారత ప్రధానమంత్రి లక్ష్యసాధనలో తెలంగాణ భాగస్వామ్యమవుతుంది. 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకుపోతోంది.తెలంగాణ మూడు ప్రాంతాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా నిర్దేశించాం. ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, ఫార్మా రంగాలున్నాయి. రెండో భాగం ఓఆర్ఆర్ నుంచి 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే 65 శాతం తెలంగాణ నగర ప్రాంతంగా మారుతుంది.ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి పట్టణీకరణ ఒక పరిష్కారంగా భావిస్తాను. ఇక మూడవ భాగం.. తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ, ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులు, మాంసం, కోళ్లు చేపల ఎగుమతి పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకుంటున్నాను.దావోస్ పర్యటన ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతుందో, ప్రపంచం ఎలా పురోగమిస్తుందో తెలుసుకోవడానికి ఉపయోగపడింది. అదే సమయంలో తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించాలని అనుకుంటున్నాం. మా అత్యంత పెద్ద బలం హైదరాబాద్ మరియు యువత.మా ప్రభుత్వ విధానాలు పారదర్శకంగా ఉంటాయి. మాపై నమ్మకం ఉంచండి. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు. కానీ అభివృద్ధి విషయంలో మా విధానాలు సుస్థిరంగా ఉంటాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి." అని వేదిక నుంచి ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను కోరారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సమీర్ శరణ్ గారు సంధానకర్తగా వ్యవహరించారు. భారతదేశం- రాష్ట్రాల అభివృద్ధి దృక్పథం సంక్షేమం, సాంకేతికత, ఉద్యోగాల కల్పన - భవిష్యత్తు.. వంటి పలు అంశాలపై ముగ్గురు ముఖ్యమంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించిన ఎం ఎన్ శ్రీనివాస రావు



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : డెహ్రాడూన్ పర్యటనలో ఉన్నప్పుడు స్వల్ప అస్వస్థతకు గురై, వైద్య చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ పద్మారావు గౌడ్ ని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఎన్ శ్రీనివాసరావు పరామర్శించారు.

తెలంగాణ సేన

గురువారం, 23 జనవరి, 2025

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికిరూ.10వేల చొప్పున జరిమానా

మంగళగిరి జనవరి 22 మంగళగిరి పట్టణంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున జరిమానా విధిస్తూ మంగళగిరి అడిషనల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ బుధవారం తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన షేక్ అన్వర్ భాష, ఆకురాతి బాలాజీ లు ఇటీవల మద్యం తాగి వాహనాలు నడుపుతున్న క్రమంలో పట్టణ సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవీంద్ర నాయక్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి ఒక్కో ద్విచక్ర వాహనదారునికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని, అలా వాహనాలు నడిపితే జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా విధించేలా చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వినోద్ కుమార్ తెలిపారు.

## శ్రీ భావనఋషి స్వామి కళ్యాణ మహోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ.



మంగళగిరి జనవరి 22: పాత మంగళగిరి శ్రీ పద్మశాలియ కళ్యాణ మండపంలో ఫిబ్రవరి రెండో తేదీన పాత మంగళగిరి శ్రీ పద్మశాలియ బహుతమ సేవా సంఘం ఆధ్వర్యంలో కళ్యాణమండపంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమిత భావనఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్వామివార్ల ఆహ్వాన పత్రికలు, పోస్టర్లు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు సాంబశివరావు, నాయకులు ఆహ్వాన పత్రికలు పోస్టర్లు, క్యాలెండర్లు, ఆవిష్కరించారు. అనంతరం వూట్ల మాట్లాడారు. ఫిబ్రవరి రెండో తేదీన ఉదయం స్వామివార్ల పెండ్లి కుమారుని ఉత్సవం, రాత్రి కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. మూడో తేదీన స్వామి వార్ల గ్రామోత్సవం, అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు వూట్ల సాంబశివరావు, మునగాల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి వూట్ల వెంకట సాంబశివరావు, కోశాధికారి దామర్ల శివ పానకాలరావు, సంఘం నాయకులు వూట్ల శ్రీమన్నారాయణ, మాచర్ల వెంకటేశ్వరరావు, వూట్ల కుమారస్వామి, ఉద్దంటి గాంధీ, వూట్ల కనకమల్లికార్జునరావు, జంజనం వెంకట సుబ్బారావు, గంజి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు తీసుకొనిరావాలనే ఉద్దేశంతోనే జనసేన పార్టీ అవిర్భవించింది



కారంపూడి జనవరి 22: రాజకీయ గుర్తింపు పొందిన పార్టీగా జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మాచర్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుసా. రామాంజనేయులు అన్నారు. బుధవారం సాయంత్రం కారంపూడిలోని జనసేన పార్టీ కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకొనిరావాలనే ఆశయంతో పవన్ కళ్యాణ్ 2014 మర్చి 14న జనసేన పార్టీని స్థాపించారాని అయన అన్నారు. పవన్ కళ్యాణ్ సంకల్పం దశాబ్దకాల అలుపెరుగని పోరాటంతో పాటు లక్షల మంది జనసైనికులు శ్రమ ఫలితంగా నూరు శాతం స్ట్రైక్ రేట్ తో చరిత్రిక విజయం సాధించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించరాని అయన అన్నారు. 2024లో జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన అన్ని స్థానాలలో జనసేన పార్టీ విజయం సాధించిందని ఈ నేపథ్యంలోనే 21 మంది ఎమ్మెల్యేలు, రెండు ఎంపీ స్థానాలు గెలిచి రాజకీయచరిత్రలో కనివిని ఎరుగని విజయాన్ని జనసేన సాధించిందని అయన అన్నారు. అలాంటి పార్టీకి నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా నూతన అధ్యాయనికి శ్రీకారం చుట్టిందని ఈ మేరకు ఎన్నికల కమిషన్ ప్రకటన పట్ల అయన సంతోషాన్ని వ్యక్తం చేసారు. రానున్న కాలంలో రెండు తెలుగురాష్ట్రాల ప్రజల మన్ననలు జాతీయస్థాయిలోను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజలలో చిరస్థాయిగా నిలుస్తుందని అయన అన్నారు. ఎన్నికల సంఘం ప్రకటన పట్ల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకొని స్వీట్లు పంపిణి చేసుకున్నారు.

## వలసలు నివారించి నివాస ప్రాంతంలో ఉపాధి కల్పించాలి.

బాపట్ల జనవరి22 : వలసలు నివారించి నివాస ప్రాంతంలో ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినపతిపత్రం ఇచ్చి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్,డ్వామా పీడీ విజయలక్ష్మిలకు జల్లి విల్సన్, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్‌లు స్వయంగా వినతిపత్రాలు ఇచ్చి వలసలు నివారించాలని కోరారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిసిన నేపథ్యంలో ఉపాధి లేక కూలీలు వలసలు వెళుతున్నారని మహాత్మ గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.700 కూలీ రేటు చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించటంలో ఘోరంగా విఫలమవుతున్నారు. కూలీలు వలసలు వెళటంతో పల్లెలు వెలవెలబోతున్నాయన్నారు. స్వంత ఊరులో పనులు లేక జిల్లాలోని చాలా గ్రామాలు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న పరిస్థితులు స్వయంగా చూశామన్నారు. వలసలకు వెళ్లటం వలన పిల్లలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. స్వంత గ్రామంలోనే ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లాలోని అద్దంకి, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో అధికంగా వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు స్వంత గ్రామంలోనే పని కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పథకం పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు దారి మళ్లించరాదు వలసలు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం కూలీలకు పనులు కల్పించకుండా పథకం నిధులు పూర్తిగా పక్కదారికి పడుతున్నాయన్నారు. పథకం నిధులను ఇతర శాఖలకు దారి మళ్లించరాదని సూచించారు. పథకం నిధులు వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి ఆ పథకం నిధులు వ్యవసాయ కూలీలకు వినియోగించాలన్నారు. పని చేసే ప్రాంతాల్లో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలని కూలీలకు పనిసామాగ్రి ఇవ్వాలని తెలిపారు. వలసలు నివారించేందుకు వెంటనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పనులు కల్పించాలని కోరారు.

## అతోట శిరీషా, శివకృష్ణ చౌదరీల ఎడ్ల జత కు ప్రధమ స్థానం.

దుర్గి జనవరి 22: శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రంహేంద్ర స్వామి తిరునాళ్ల 71వ మహోత్సవం సందర్భంగా మండలకేంద్రమైన దుర్గిలో బుధవారం తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బండ లాగు పోటీలుజరిగాయి. 6పండ్ల విభాగంలో పోటీలను రవి తేజ మల్టీ స్పెషలిటీ హాస్పి టల్ అధినేత డా. గోనుగుంట్ల శ్రీకాంత్ ప్రారంభించారు..6పండ్ల విభాగం లో7జతలఎడ్లు పాల్గొన్నాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీషా, శివకృష్ణ చౌదరీల ఎడ్ల జత 5645 అడుగులు దూరం లాగి ప్రధమ స్థానాన్ని దక్కించు కున్నాయి.ఈ పోటీలకు రిఫ్ఫారీలు గా గూడా శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్ వ్యవహారించారు. ఎడ్లపందాల నిర్వాహకులు గందె గోపాల్, కటకం రామ మోహనరావులు ఈ పోటీలను పర్వేక్షించారు . ఈ పోటీలలో గోళ్ళ శివయ్య,ఆకుల లక్ష్మణ్, వంకమళ్ళ కోటేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీ చిరు మామిళ్ల సుబ్రహ్మణ్యం స్వామివారి 143వ ఆరా ధనమ హొత్సవములు

దుర్గి జనవరి 22 – దుర్గి మండలపరిధిలోని ధర్మవరం గ్రామంలో బుధవారం శ్రీ చిరుమామిళ్ల సుబ్రహ్మణ్యం స్వామివారి143వ ఆరాధనమహోత్సవములను స్వామి వారి భక్తబృందం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవం లో తెలుగు రాష్ట్రాల స్థాయి లో భక్తులు తరలివచ్చి స్వామి దర్శనం చేసుకొని తమ మ్రొక్కుబడులను చెల్లించు కున్నారు.అనంతరం వేలాది మంది భక్తులు అఖండ అన్నదాన సమారాధనలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు . శ్రీ చిరు మామిళ్ల సుబ్రహ్మణ్యం స్వామి వారి 143వ ఆరాధన మహోత్సవములో పాల్గొన్న అతిరధ మహారధులకు కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం, సుస్వాగతం పలికారు . ముఖ్యఅతిధులుగాతెలంగాణ యంఎమ్మెల్సీప్రజాకవి గోరేటి వెంకన్న, ప్రముఖ సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ ఆరాధన మహోత్సవములో పాల్గొని స్వామి వారి సన్నిధిలో వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు . స్వామి వారి భక్తులతో భజనలు, కీర్తనలు, నామ సంకీర్తనలు,అధ్యాత్మిక ప్రవచనములు భక్తిశ్రద్దలతో జరిగాయి . రాత్రి సాంస్కృతిక కార్యక్రమములు, పౌరాణికనాటకప్రదర్శనలుసినీ మ్యూజికల్ నైట్ జరగాయి . పోలీసులు ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు నిర్వహించారు

## రీ సర్వే పై ర్యాలీ నిర్వహించిన తహసీల్దార్ సభావత్ సురేష్ నాయక్



వినుకొండ టౌన్, జనవరి 22 ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే లో భాగంగా బుధవారం వినుకొండ మండలము ఏనుగుపాలెం గ్రామములో తహశీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ రీ సర్వే కార్యక్రమములో రైతులకు రీ సర్వే పై అవగాహన కల్పించారు. ఏనుగుపాలెం గ్రామములో ర్యాలీ నిర్వహించి భూముల రీ సర్వేపై అపోహలు అనుమానాలు రైతులకు నివృత్తి చేశారు. ఈ ర్యాలీ అవగాహన కార్యక్రమంలో వినుకొండ తహశీల్దారు సురేష్ నాయక్, డిప్యూటీ తహశీల్దారు మురళీ, మండల సర్వేయర్ చండీ రాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల రహిత మాచర్లకు కృషి చేద్దాం

- వ్యాపారులు, ప్రజలు సహకారాన్ని అందించండి
- మున్సిపల్ చైర్మన్ పోలూరి , కమీషనర్ వేణుబాబు



మాచర్ల, మాచర్ల పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు లేకుండా చేసుకుని తద్వారా మురుగు కాలువలు పారుదలకు, పర్యావరణానికి మేలు చేసేందుకు మన వంతు ప్రయత్నం మనం చేద్దామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కమీషనర్ వేణుబాబులు కోరారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించేందుకు అన్ని వర్గాల వ్యాపారులతో కలిసి మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం లో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో చైర్మన్ పోలూరి నరసింహరావు, కమీషనర్ వేణుబాబులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు మురుగు కాలవల్లో మురుగు పారుదలకు అడ్డం వస్తున్నట్లు వివరించారు. తద్వారా దోమలు పెరిగి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవరు భూమిలో కూడ త్వరగా కలిసిపోదని వివరించారు. అనేక పశువులు ప్లాస్టిక్ కవర్లలోని ఆహారాన్ని కవర్లతో సహ తిని మరణిస్తున్నట్లు వివరించారు. ఇళ్ళ వద్ద కూడ ప్రజలు తడి చెత్త, పొడి చెత్తగా మున్సిపల్ వర్కర్స్కు ఇస్తే వాటిని క్లియర్ చేయటం సులువుగా ఉంటుందన్నారు. పట్టణంలో 130 మంది వర్కర్స్ రోజుంతా పని చేస్తు రోజుకి 20 టన్నులు వ్యర్థాలు తోలగిస్తున్నట్లు తెలిపారు. టి గ్లాసులు, వాటర్ గ్లాసులు కూడ వాడవద్దని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు లేకుంటే పర్యావరణ పరిరక్షణ కూడ మెరుగు అవుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకారం అందించాలన్నారు. మున్సిపాలిటికి ఆస్థిపన్ను, నీటి పన్ను తదితర ద్వారా రూ 6 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. ప్రతి నెల సిబ్బంది జీతాలు, కరెంట్ బిల్లులు తదితరకు రూ 50లక్షలు అవుతుందన్నారు. తక్కువగా కడుతున్న ఆస్తిపన్ను కడుతున్న వారిని గుర్తించి తాను వచ్చిన 3 నెలల్లో రూ 20 లక్షల పన్నులు పెంచినట్లు తెలిపారు. పట్టణంలో ఇటువంటి అసెస్మెంట్స్ ఇంకా 1200 పరిశీలన చేయాల్సి ఉందన్నారు. ప్రజలు కూడ సకాలంలో నూరు శాతం పన్నులు చెల్లిస్తే విద్యుత్ బకాయిలు రూ7కోట్లు, కాంట్రాక్టరు రూ. 2కోట్లు చెల్లింపులు సులువు అవుతాయన్నారు. ప్రజలు కూడ ఇంటి నుండి బజారుకు వచ్చేటప్పుడు గుడ్డ పంచి, జ్యూట్ సంచులతో వచ్చి వాటిలో మీరు సేకరించే వస్తువులను ఇంటికి తీసుకేళ్ళటం అలవాటు చేసుకోవాలన్నారు. ఎఇ గౌతమి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్ లోపు సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వాడితే పెనాల్టీలు వేస్తామని హెచ్చరించారు. షాపుల వారు, ప్రజలు కవర్ల వినియోగం చేయవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వ్యాపార సంఘాల ప్రతినిధులు తుమ్మేపల్లి సాంబశివరావు, కంభంపాటి గాలేశ్వరరావు, దేవకి వెంకటశేషు, కొత్తమాసు వీరాంజనేయులు, కాసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

- జర్నలిస్టులతో కలసి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

పల్నాడు జిల్లా, జనవరి 22: జర్నలిస్టుల కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయమని పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ జర్నలిస్టలు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందాబాబును కోరి ఇటీవల వినతి పత్రం అందజేశారు. దీనిపైన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం నరసరావుపేట పట్టణంలోని జర్నలిస్టులను వెంట బెట్టుకొని పల్నాడు జిల్లా

## రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట టౌన్, జనవరి 22: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండపైన వెంచేసి యున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి తిరుణాళ్ళ వేడుకలు వచ్చే నెల 26వ తేదిన జరుగనున్నాయి. ఈ సందర్భంగా కోటప్పకొండకు వెళ్ళు రహదారికీ నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అయన వెంట ఆర్ అండ్ బి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పల్నాడు జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు గా మహంకాళి సుబ్బారావు

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగాహొ మహంకాళి సుబ్బారావు, కార్యదర్శిగా షేక్ సుభాని



వినుకొండ టౌన్, జనవరి 22: పల్నాడు జిల్లా అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రధమ మహాసభలు వినుకొండ పట్టణంలో 21వ తేదీన శివయ్య స్తూపం సెంటర్ లో జరిగిన బహిరంగ సభ అనంతరం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగాహొ మహంకాళి సుబ్బారావు, కార్యదర్శిగా షేక్ సుభాని లతో పాటు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జిల్లా కమిటీని, జిల్లా కౌన్సిల్ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువకులను సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా నిరుద్యోగుల పక్షాన ఏఐవైఎఫ్ గా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. పల్నాడు జిల్లాలో నూతన పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా నర్రా రంగస్వామి ప్రత్తిపాటి నాగరాజు, యం నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కే మల్లికార్జున్, మర్రి వేముల మరియదాసు, కోశాధికారిగా రోడ్ద అంజిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## టోల్ సిబ్బంది పై దాడి

- వి కోట పోలీస్ స్టేషన్లో, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



వి.కోట/జనవరి 22 : వి.కోట పలమనేరు జాతీయ రహదారిలోని దానమయ్యగారిపల్లి వద్దనున్న టోల్గేట్ సిబ్బందిపై మంగళవారం రాత్రి దాడికి పాల్పడ్డారు.పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వి.కోట పట్టణానికి చెందిన కొంతమంది మంగళవారం రాత్రి కారులో వస్తూ కారుకు టోల్ కట్టేదిలేదన్నారు.నిబంధనలకు అనుగుణంగా టోల్ కట్టాల్సిందేనని తెలిపిన సిబ్బంది పై దాడికి పాల్పడ్డారు.దాడి చేసిన వారిపై స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వి కోట సిఐ కేసు నమోదు చేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



మాచర: మాచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి అమ్మాని జమ్మలమడక గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఏవో కట్ట లక్ష్మారెడ్డి మిరప మొక్కజొన్న వరి పంటలను పరిశీలించారు మిరప పంటలో అక్కడక్కడ నల్ల తామర పురుగును గుర్తించడం జరిగింది. దీని ఉనికిని తెలుసుకోవడానికి జిగురు అట్టలను పొలంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకొని ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే పీప్రోనిల్ మందును పిచికారి చేసుకోవాలని ఏవో లక్ష్మారెడ్డి రైతులకు సూచించారు. రైతులు పీఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అభిషక్త వర్మ ఎంపీఈవో అనిల్ కుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన డాక్టర్ ఎం వి రెడ్డి కంటి వైద్యశాల ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

నరసరావుపేట రూరల్, జనవరి 22: శర్మ స్కూల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం.వి రెడ్డి కంటి వైద్యశాల వారు వెల్లటూరు రోడ్ లో గల శర్మ స్కూల్ లో రెండు రోజులపాటు విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని శర్మ స్కూల్ కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ వి.వి శర్మ బుధవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్నవారికి విజన్ ఐడెంటిఫికేషన్ కార్డును అందజేశారు. ఈ శిబిరములో శర్మ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ పిల్లలందరినీ మరియు స్టాఫ్ ను సుమారుగా 535 మందికి పరీక్షలు నిర్వహించారు. వీళ్లలో సుమారుగా 84 మంది కంటి చూపు ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. వీరికి రాయితీపై డాక్టర్ ఎం వి రెడ్డి ఐ హాస్పిటల్ నందు కళ్ళజోళ్ళు, చుక్కల మందులను అందజేశారు. ఈ శిబిరంలో ఎం. వివేకానందరెడ్డి మాట్లాడుతూ పిల్లలు పెద్ద పెద్ద స్క్రీన్లు మొబైల్స్ వాడటం వలన బాగా కంటి సమస్యల తలెత్తుతున్నాయని తెలిపారు. ఆకుకూరలు, పాలు, గుడ్డు, పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డైరెక్టర్ శర్మ మాట్లాడుతూ మా స్కూల్ నందు కడప, కర్నూలు, అనంతపురం, నంద్యాల, జిల్లాల నుంచి విరివిగా వచ్చే పిల్లలకు తరచూ ఇలాంటి ఐ క్యాంప్స్ మెడికల్ క్యాంప్స్ మా స్కూల్ నిర్వహిస్తామని వారికి ఎలాంటి వైద్య సేవలకు వెనుకాడమని వారి యొక్క ఆరోగ్య భద్రత మా బాధ్యతని తెలియజేశారు. ఐ క్యాంప్ నిర్వహించిన ఎం.వి. రెడ్డి హాస్పిటల్ వారిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరవిందబాబును మర్యాద పూర్వకంగా కలిసిన చంద్రమౌళి



నరసరావుపేట రూరల్, జనవరి 22: స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ పుష్పగిరి పీఠం విశ్రాంత అడిషనల్ ఎస్పీ పి.చంద్రమౌళి బుధవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబుని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు–సుధారాజేశ్వరి దంపతులకు పుష్పగిరి పీఠం తరపున స్వామివారి ప్రసాదాలను చంద్రమోళి అందజేశారు. తదనంతరం చంద్రమౌళిని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఘనంగా సన్మానించారు. నరసరావుపేట నియోజకవర్గం పరిధిలోని లింగంగుంట్ల అగ్రహారం భూములను పుష్పగిరి పీఠం సంబంధించిన భూములను తొందరగా పరిష్కరించాలని చంద్రమోళ్లిని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

## కిషోరి వికాస్ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ ఉమామహేశ్వరి



పల్నాడు జిల్లా, జనవరి 22: నరసరావుపేట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ వద్ద బుధవారం కిషోరి వికాస్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరసరావుపేట ప్రాజెక్టు సిడిపిఓ ఉమామహేశ్వరి పాల్గొని బాలికలను రక్షించండి బాలికలను చదివించండి అనే నినాదంతో ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ గౌస్య, పార్వతి, ఐసిపిఎస్ ఐసిపిఎస్ శ్రీనివాసరావు, నారమ్మ, మరియు స్కూలు ఉపాధ్యాయులు అంగనవాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని కుప్పంలో కార్యక్రమాలు



కుప్పం జనవరి 22/ కుప్పం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి తనయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ వారి జన్మదిన రేపు 23 వ తారీఖు నాడు బుధవారం కుప్పంలో నిర్వహించే కార్యక్రమాలు. ఉదయం 8,:30గం: శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలోపూజా కార్యక్రమం మొదలు 9:30గం: కుప్పం ఆర్టీసీ బస్టాండ్ కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు సమర్పించి తదుపరి కేక్ కట్టింగ్ జరుగును 10:00గం: కుప్పం టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ పాటుమెగా రక్తదాన శిబిరం కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేయాలని కోరుచున్నాము 12:00గం పైన అన్న క్యాంటీన్ లో ఉచిత అన్నదాన కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నియోజకవర్గ పార్టీ విస్తరణ విభాగ కన్వీనర్ డాక్టర్ సురేష్ బాబు పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారు. కావున కూటమికి సంబంధించిన బిజెపి, జనసేన,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు ప్రజలు తప్పకుండా పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుచున్నాము తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా వారికి తెలిపారు.

# ద్విచక్ర వాహనాల తనిఖీ చేసిన పోలీసులు

**– తనిఖీల్లో పాల్గొన్న 1వ పట్టణ ఎస్ఐ అరుణ కుమారి**



నరసరావుపేట టౌన్ జనవరి 22: స్థానిక స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్ వద్ద ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను, పెండింగ్ చలనాలను పరిశీలించి కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై అరుణకుమారి తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్ల మెరకలో ఉచిత పశు వైద్య శిబిరం



నిజాంపట్నం జనవరి 22: నిజాంపట్నం మండలం పుల్ల మెరకలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి నాంచారయ్య సహాయ సంచాలకులు రేపల్లె, ఎంపీటీసీ సభ్యుడు ఎస్సీ సెల్ గురింద పల్లి రామారావు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఎస్సీ సెల్ కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, కార్యదర్శి దున్న ప్రభాకర్ రావు, శ్రీ సత్య సాయి సమితి బాపట్ల వారి తరపున శ్రీనివాసరావు స్థానిక పశు వైద్యాధికారి కూచినపూడి డాక్టర్ ఎం హేమ ప్రియ పశు సంవర్ధక శాఖ సిబ్బంది గ్రామ రైతులు ఈ కార్యక్రమానికి హాజరైనారు ఏడి మాట్లాడుతూ అందరూ రైతులు బహు వార్షిక పశు గ్రాసాలను సాగును ఉపయోగించుకోవాలని పెయ్యదొడల వీర్యం అందరికీ అందుబాటులో ఉన్నవని అందరూ దానిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఇద్దరూ రైతులు మినీ గోకులాన్ని గా ద్వారా నిర్మించుకున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి 66 మంది రైతులు హాజరయ్యారు 200 గేదెలకు పురుగుమందులు 44 గోడలకు పురుగుమందులు 54 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించారు. ఈ క్యాంపు కి డాక్టర్ పున్నయ్య శాస్త్రి మిక్స్ క్యాన్లు అందించారు కలపతరువు ద్వారా శ్రీ సత్యసాయి సమితి వారు గ్రామస్తులకు 100 తయిన్ జామ మొక్కలు అందించారు.

# ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పోలీసుల దాడి



నిజాంపట్నం జనవరి 22 డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ,బాపట్ల వారి ఆదేశాలు మేరకు నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతి పరిధి గల అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా గురించి వచ్చిన సమాచారం మేరకు , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ బుధవారం వారి సిబ్బందితో కలిసి అదవల గ్రామ%శీ% పరిసర ప్రాంతాలలో గస్తి తిరుగుతుండగా పాలరేవు బ్రిడ్జి సమీపం లో ఒక మహిళ ప్లాస్టిక్ క్యాను పట్టుకుని అనుమానాస్పదముగా కనిపించడం జరిగింది . ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ అనుమానముతో ఆమెను విచారించి తన దగ్గర ఉన్న 05 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ క్యాను ను పరిసిలించగా అందులో 05 లీటర్ల నాటుసారాయి లభించింది.అంతట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ ఆమెని అరెస్ట్ చేసి ఆమె దగ్గర ఉన్న క్యాను ను స్వాదినపరచుకున్నారు . ఈ దాడులలో కానిస్టేబుల్ కె. త్రివేణి కె.శ్రీనివాసరెడ్డి, కె మధుసూదన్ రావు , పి.శ్రీనివాసరెడ్డి , కె వెంకట రమణ మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

# నేడు నరసరావుపేటలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**– ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో**



పల్నాడు జిల్లా, జనవరి 22: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో గురువారం గుంటూరు రోడ్డులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరుగనుంది. కావున టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు,అభిమానులు వేలాదగా పాల్గొని విజయవంతం చెయ్యాలని పార్టీ కార్యాలయం తెలిపింది.

# ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్ధిక సహాయం.



నరసరావుపేట రూరల్, జనవరి 22: నరసరావుపేట పట్టణం లోని 34వ వార్డు బరంపేటకు చెందిన షేక్ సైదా అనారోగ్యంతో మరణించారు. షేక్. సైదా పేదకుటుంబానికి చెందిన వ్యక్తి. ఇద్దరు పిల్లలు కుమారుడు మరియు కుమార్తె. వారికి బంధువుల సహకారం లేకపోవడంతో మట్టి ఖర్చుల నిమిత్తం బుధవారం ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ వారిని ఆశ్రయించారు. పరిస్థితిని తెలుసుకున్న కమిటీ వారు స్థానిక నరసారావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సహాయ సహకారాలతో నరసరావుపేట ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్ మీరావలి మరణించిన వ్యక్తి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 5000/- ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, నరసరావుపేట మాజీ కౌన్సిలర్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి

**– పల్నాడు జిల్లా డి సి సి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ**

**– అమిత్ షా పైన చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదు**



పల్నాడు జిల్లా, జనవరి 22,రాజ్యాంగ బద్ధమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి ప్రపంచ మేధావి, భారత రత్న, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ సమావేశాలలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి మల్లమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో కలసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ అమిత్ షా గుజరాత్ రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా పనిచేసే సమయంలో షావుద్దీన్ అనే వ్యక్తి మర్డర్ కేసులో జైల్ జీవితాన్ని అనుభవించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరచి మాట్లాడిన అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వినుకొండ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి బోయపాటి రామాంజనేయులు, చిలక లూరి పేట ఇన్చార్జి మద్దుల రాధా కృష్ణ, సత్తెనపల్లి ఇన్చార్జి చుక్కా చంద్ర పాల్, గురజాల ఇన్చార్జి యలమందరెడ్డి,మాచర్ల ఇన్చార్జి రామచంద్రారెడ్డి, వినుకొండ ఇన్చార్జి బోయపాటి సీతా రామాంజనేయులు, పెదకూరపాడు ఇన్చార్జి పమిడి నాగేశ్వరావు, నరసరావుపేట అసెంబ్లీ ఇన్చార్జి షేక్ మహబూబ్ భాషా, పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట విజయ లక్ష్మి,పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపీ మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణ, ప్రసాద్, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇమ్మానియెలు, కొండలు, బక్కా బ్రహ్మయ్య, నాగార్జున, రవి కిషోర్, ఖాజా, పూర్ణచంద్రరావు, సత్యం,డి బి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



నరసరావుపేట రూరల్, జనవరి 22: ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ఆర్టీవో నాగేశ్వరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని పెట్లూరువారిపాలెం గ్రామ సమీపంలోని ఏ.ఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల నందు బుధవారం జాతీయ రోడ్డు భద్రతవారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలాపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్టీవో శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆల్వేస్ బి కేర్ఫుల్ అనే ఏ బి సి విధానాన్ని పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు. అలానే ప్రతి వాహనదరుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. అంతేకాక ఈ వాహనం ఏ రోడ్డు నందు మరియు రహదారుల నందు ఎంత నిర్దేశిత వేగంతో నడపాలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మరియు వాహనం నడిపేటువంటి ప్రతి ఒక్కరూ రహదారుల పైన మరియు రోడ్డుపైన ఉన్నటువంటి గుర్తులను గమనిస్తూ వాటికి అనుగుణంగా వాహనాలను నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లోను మద్యం సేవించి వాహనాలను నడపరాదని మరియు ప్రమాదాలకు గురైనటువంటి సందర్భంలో గాయపడినటువంటి వారిని వెంటనే దగ్గరలో ఉన్నటువంటి ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాపాయాల నుంచి కాపాడవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది సుమారు నాలుగు లక్షల మంది మన భారత దేశంలో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోతున్నారని వీటిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ ఈ మాసోత్సవాల సందర్భంగా జరుగుతున్నటువంటి అవగాహన కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదాతలుగా మారడం వలన రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి వెంటనే రక్తదానం చేయడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. తద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారిగా ఉంటారని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ , ఆర్టీవో సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పెడుతున్న పసిడి ధర

ఈ ఏడాది ప్రారంభం నుంచి పసిడి ధరలు బ్రేకు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో మకర సంక్రాంతి దగ్గరపడిన బంగారం ధర భారీగా పెరుగుతోంది. హైదారాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 82వేల రూపాయల మార్క్ దాటేసింది. ఇప్పటి వరకు స్థిరంగా ఉన్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే పసిడి ధర పెరగడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పసిడి ధర తగ్గుతుందని భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ట్రంప్ వచ్చి రాగానే పాలసీలు మార్చడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. స్టాక్‌మార్కెట్‌లో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని బంగారం కొనుగోళ్ల వైపు మళ్లిస్తున్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు విపరీతంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది కూడా బంగారం ధరలు పెరగడానికి కారణంగా కనిపిస్తున్నాయి. యుద్ధ భయాలు కూడా గోల్డ్ రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. చాలామంది స్టాక్‌మార్కెట్‌లు అంత సేఫ్ కాదన్న అంచనాతో ఉన్నారు. దీంతో బంగారంపైనే భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫైనల్‌గా పసిడి ధర ఆల్ టైమ్ రికార్డ్ వైపుగా దూసుకెళ్తోంది. అతి త్వరలో లక్ష రూపాయల మార్క్‌ను టచ్ చేయడం ఖాయమన్న అంచనాలు ఉన్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ గోల్డ్ రేట్లు ఇంకా పెరుగుతాయా? బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది? ఫిబ్రవరి 1 తర్వాత బంగారం పయనం ఎటు అన్న చర్చ జోరందుకుంది. బంగారం ధరలు కట్టడి చేసేందుకు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకోవాలని సగటు పసడి ప్రియులు కోరుతున్నారు. గతేడాది జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. దీంతో గోల్డ్ రేట్లు ఒక్కసారిగా దిగి వచ్చాయి. మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వచ్చేసింది. ఈ క్రమంలో మరోసారి సుంకాలు తగ్గించి బంగారం ధరల పెరుగుదలను కట్టడి చేయాలని ఆశిస్తున్నారు.జులై, 2024లో బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గిచడంతో ఆ తర్వాతి నెల ఆగస్టు 2024లో బంగారం దిగుమతులు 104 శాతం పెరిగాయి. అదే సమయంలో భారత్ నుంచి నగలు, రత్నాల ఎగుమతులు 23శాతానికి పడిపోయాయి. కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో బంగారం వినియోగం భారీగా పెరిగింది. అది దేశ వాణిజ్య లోటును భారీగా పెంచింది. ఈ అసమానతలను తగ్గించేందుకు కేంద్రం మళ్లీ బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 1, 2025 రోజున ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అదే జరిగితే దేశీయంగా బంగారం ధరలకు రెక్కలు రానున్నాయి. ఫిబ్రవరి 1 తర్వాత గోల్డ్ రేటు సామాన్యులకు అందనంతగా పరుగులు పెట్టే సూచనలే కనిపిస్తున్నాయి.బంగారం రేట్లు పెరిగేందుకు కస్టమ్స్ డ్యూటీ పెంచడం ఒక్కటే కారణం కాదని నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్‌లో ప్రభుత్వం సుంకాలు పెంచకపోయినా దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇందుకు యుద్ధ భయాలు, అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేట్లు, అమెరికా కొత్త ప్రభుత్వ నిర్ణయాలు, డాలర్ విలువ లాంటి అంశాలు కారణమవుతాయని చెబుతున్నారు. ఫైనల్‌గా పసిడి ధర సామాన్యుడికి అందనంత దూరంలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

# మురుగుదొడ్లను వాడుకలోకి తీసుకు రావాలి



పల్నాడు జిల్లా, జనవరి 22: నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శిథిలమై నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను బాగు చేయించి వాడుకలోనికి తీసుకుని రావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి శిలార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ జస్వంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్, మసూద్, ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పటల్లో చికిత్స పొందుతున్న రమ్య జ్యోతి కి ఆర్థిక సహాయం



నిజాంపట్నం జనవరి 22 : నిజాంపట్నం మండలం కూచినపూడి పంచాయతి దున్నవారిపాలెం గ్రామానికి చెందిన జుజ్జవరపు రమ్య జ్యోతి ద్విచక్ర వాహనాన్ని కూచినపూడి లాకుల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఈ ప్రమాదం లో తీవ్రంగా గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రమ్య జ్యోతి ని పరామర్శించి , ఆర్థిక సహాయన్ని అందించిన నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కొలసాని రాము. ఈ కార్యక్రమం లో నల్లపాటి ఎల్లయ్య , కొలసాని శివ నాగేశ్వరరావు అరజా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్లపై గోడలపై పోస్టర్లు అంటించవద్దు...!

**– వినుకొండ మున్సిపల్ కమీషనర్ సుభాస్ చంద్ర బోస్**




వినుకొండ, జనవరి 22: వినుకొండ పట్టణములో గోడలపై, డివైదర్ల పై పోస్టర్ లు అంటించడం పై నిషిద్ధమని వినుకొండ మున్సిపల్ కమీషనర్ సుభాస్ చంద్రబోస్ వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ రోజువారీ పర్యటనల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని డివైదర్లు మరియు గోడలపై సినిమా పోస్టర్లు, మతపరమైన పోస్టర్లు మరియు వ్యాపార ప్రకటనలు గమనించి మున్సిపల్ సిబ్బందితో పోస్టర్స్ ను తొలగించారు. ఇలా అనధికారికంగా పోస్టర్ లు అంటించడం పై నిషేధం ఉన్నదని తెలిపారు. పోస్టర్లను పౌరులు, వ్యాపార సంస్థ ల యజమానులు గోడలపై డివైదర్ లపై అంటించవద్దని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ వ్యాపారులకు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడ పడితే అక్కడ పోస్టర్లు అంటించడం వల్ల పట్టణం యొక్క విజువల్ అప్పీరెన్స్ మరియు పరిశుభ్రత దెబ్బతింటుందని, ఆకర్షణీయమైన పోస్టర్స్ చూస్తూ వాహనదారుల దృష్టి మరలడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, గోడలకు అతికించిన పోస్టర్స్ పశువులు తినడం వల్ల పశువులు అనారోగ్యం బారిన పడటం వంటి కారణముల రీత్యా పోస్టర్స్ ని అతికించ వద్దని తెలిపారు. మున్సిపాలిటీ గుర్తించిన అధీకృత స్థలములలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో స్థానిక వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లలో ప్రచారాలను నిర్వహించుకోవాలని వ్యాపారులకు తెలియజేశారు.

# కోటప్పకొండ స్థల పురాణంపై టెలి ఫిలిం ప్రారంభం

పల్నాడు జిల్లా, జనవరి 22: నరసరావుపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో బుధవారం కోటప్పకొండ విశిష్టతను తెలుపుతూ టెలిఫిలిం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. టెలీ ఫిల్మ్ ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు క్లాప్ కొట్టి ప్రారంభించారు. డైరెక్టర్ దిలీప్ రాజా, సీనియర్ నటులు నరసింహారాజు మరియు ఇతర నటి నటులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన విశిష్టతను తెలిపేలా డాక్యుమెంటరీలను రూపొందించి ప్రజలకు తెలియజేయాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తుందన్నారు. అందులో భాగంగా బుధవారం నరసరావుపేట కోటప్పకొండ విశిష్టతను తెలుపుతూ డాక్యుమెంటరీ రూపకల్పన జరుగుతుందని చెప్పారు. ప్రముఖ దేవాలయాల ప్రాంతాలన్నీ కూడా ఆధ్యాత్మిక శోభతో పాటు విరాజిల్లేలా చేస్తూ, పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో జరిగే తిరుణాల మహెూత్సవానికి మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 15 – 20 లక్షల మంది భక్తులు సందర్శించుకుంటారని చెప్పారు. కోటప్పకొండ విశిష్టతను గురించి రూపొందిస్తున్న టెలిఫిలిం ద్వారా ఎంతోమంది ప్రజలకు దీని విశిష్ట గురించి తెలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దిలీప్ రాజా మాట్లాడుతూ మహిమాన్వితమైన కోటప్పకొండ స్థల పురాణానికి సంబంధించిన టెలీఫిల్మ్ రూపొందించడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. టెలీఫిల్మ్ తోపాటు మినీ సినిమాను రూపొందించి ఓటిటిలో రిలీజ్ చేద్దాం అన్న ఆలోచనతో ఉన్నానని చెప్పారు. షూటింగ్ ఏర్పాటుకు తమకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నటులు నరసింహారాజు మాట్లాడుతూ ఈ సినిమాలో నాకు పరమేశ్వరుని పాత్ర తనకు దక్కటం ఆ పరమేశ్వరుని కటాక్షం అన్నారు. త్రికోటేశ్వర స్వామి సంబంధించి నిజమైన గాథ ను ప్రజలకు తెలియజేయాలి అన్న సదుద్దేశంతో ఈ టెలి ఫిలింను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇతర నటీనటులు సాంకేతిక నిపుణులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా వారు శ్రీ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# లోన్ తీసుకుంటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి..




డబ్బు అత్యవసరమా? పర్సనల్ లోన్ తీసుకోవాలని భావిస్తున్నారా? అయితే లోన్ తీసుకోవడానికంటే ముందే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి. లేదంటే.. లోన్ తీసుకున్న తరువాత మీరు ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈ విషయాలు తెలుసుకుని, బ్యాంకు వారిని తప్పక అడగాల్సిన అంశాలివి. ఒకవేళ మీరు బ్యాంకు నుంచి సమాచారం తెలుసుకోకపోతే మీరే నష్టపోయే అవకాశం ఉంటుంది. ఆర్థికంగా ఇబ్బంది ఎదురైనప్పుడు అప్పులు తీసుకోవడం సహజం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమైతే.. చాలా మంది బ్యాంకులను ఆశ్రయిస్తారు. బ్యాంకు ద్వారా అవసరమైన లోన్ తీసుకుని.. అప్పులు తీర్చడం సహా ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. బ్యాంకు ద్వారా పర్సనల్ లోన్ తీసుకోవడం చాలా ఈజీ కూడా. అయితే, పర్సనల్ లోన్స్‌కి కొన్ని ఛార్జీలను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు స్వయంగా చెప్పరు. కానీ, పర్సనల్ లోన్ తీసుకోవాలని భావించే వారు తప్పనిసరిగా ఆ ఛార్జీలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలి. పర్సనల్ లోన్‌కు సంబంధించి బ్యాంకుల రూల్స్ ఓసారి చూద్దాం.ప్రాసెసింగ్ ఛార్జీలు: పర్సనల్ లోన్ ఇచ్చే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు.. ప్రాసెసింగ్ ఛార్జీలను వసూలు చేస్తాయి. ఈ రుసుము సాధారణంగా లోన్ మొత్తంలో 1% నుండి 3% వరకు ఉంటుంది. రుణం మంజూరు చేయడానికి ముందు ఈ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇది మీ లోన్ అమౌంట్‌లో కట్ అవుతుంది. అందుకే.. ఈ చార్జీలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేట్ పేమెంట్ పెనాల్టీ: మీరు లోన్ తీసుకుని.. ఈఎంఐ సకాలంలో చెల్లించకపోతే బ్యాంకులు పెనాల్టీని విధిస్తాయి. వివిధ బ్యాంకులు తమ నిబంధనల ప్రకారం ఈ ఛార్జీలను నిర్ణయిస్తాయి. అయితే, దీనిపై బ్యాంకులు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వవు. అందుకే.. వీటి గురించి ముందుగానే తెలుసుకోవాలి. అలాగే.. ఈ పెనాల్టీలను నివారించాలంటే.. టైమ్ ప్రకారం ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. స్టేట్‌మెంట్ కాపీపై ఛార్జీలు: పర్సనల్ లోన్‌లపై స్టేట్‌మెంట్ కాపీని జారీ చేసినందుకు ఛార్జీలు విధిస్తారు. ఈ రుసుమును బ్యాంకు నిర్ణయిస్తుంది. సాధారణంగా బ్యాంకులు 100 నుంచి 500 రూపాయలు వసూలు చేస్తాయి. పర్సనల్ లోన్ స్టేట్‌మెంట్ అన్ని రుణ సంబంధిత లావాదేవీల రికార్డును కలిగి ఉంటుంది. ఇందులో వడ్డీ రేటు, బకాయి, పేమెంట్ హిస్టరీ, గడువు తేదీ, ఇతర ఛార్జీలకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయి.

# చివర్లో కొనుగోళ్లు.. సెన్సెక్స్ 500 పాయింట్లు జంప్




మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగిస్తుండడం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దేశీయ సూచీల కారణంగా బుధవారం కూడా సూచీలు స్తబ్ధుగా కదలాడాయి. అయితే చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. మంగళవారం ముగింపు (75, 838)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడింది. మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు భారీ నష్టాలను చవిచూసినప్పటికీ సెన్సెక్స్, నిఫ్టీ మాత్రం నిలదొక్కుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో సెన్సెక్స్ భారీగా లాభపడింది. చివరికి 566 పాయింట్లు లాభపడి 76, 404 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ 130 పాయింట్ల లాభంతో 23, 155 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఎమ్‌సీఎక్స్ ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఇండియా మార్ట్, మాక్రోటెక్ డెవలపర్స్, పాలీక్యాబ్, ఐసీఐసీఐ ప్రుడెన్సియల్స్ నష్టాలను చవిచూశాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 721 పాయింట్ల భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. బ్యాంక్ నిఫ్టీ 153 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.32గా ఉంది.

# ట్రంప్ టారిఫ్ షాక్

ముంబై: భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీగా నష్టపోయింది. సెన్సెక్స్ ఒక దశలో 1,431.57 పాయింట్లు క్షీణించి 75,641.87 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 1,235.08 పాయింట్ల (1.60 శాతం) నష్టంతో 75,838.36 వద్ద స్థిరపడింది. సూచీకిది ఏడు నెలలకు పైగా కనిష్ఠ ముగింపు స్థాయి. నిఫ్టీ 320.10 పాయింట్లు (1.37 శాతం) కోల్పోయి 23,024.65 వద్దకు జారుకుంది. 2024 జూన్ 6 తర్వాత సూచీకిదే కనిష్ఠ ముగింపు స్థాయి. అమెరికా కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సుంకాల వడ్డింపు హెచ్చరికలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చన్న భయాలతో పాటు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోతున్న నేపథ్యంలో ట్రేడర్లు అప్రమత్తమై పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడ్డారు. డిసెంబరు త్రైమాసికానికి చాలా కంపెనీల ఆదాయ వృద్ధి అంచనాలకు అనుగుణంగా పెరగకపోవడం, బలహీన రూపాయి ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మరింత కుంగదీశాయని విశ్లేషకులు పేర్కొన్నారు. అమ్మకాల హోరులో మార్కెట్ వర్గాల సంపద (బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్) రూ.7.52 లక్షల కోట్లు గల్లంతైంది. దాంతో బీఎస్ఈ మార్కెట్ క్యాప్ రూ.424.07 లక్షల కోట్లకు (4.90 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్ మినహా అన్నీ నష్టపోయాయి. జొమాటో షేరు ఏకంగా 10.92 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ 3 శాతానికి పైగా పతనమయ్యాయి.

ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా షేర్లు 2 శాతానికి పైగా మార్కెట్ విలువను కోల్పోయాయి. కాగా, బీఎస్ఈలోని చిన్న, మధ్య స్థాయి కంపెనీల ప్రాతినిథ్య సూచీలైన మిడ్‌క్యాప్ 2 శాతం, స్మాల్‌క్యాప్ 1.94 శాతం తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ ఏకంగా 4.22 శాతం నష్టపోయింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం క్షీణించగా.. కన్స్యూమర్ డిస్‌క్రిషనరీ, సర్వీసెస్, పవర్, టెలికాం, యుటిలిటీ ఇండెక్స్‌లు 2 శాతానికి పైగా నష్టపోయాయి. బీఎస్ఈలో మొత్తం 4,088 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 2,881 నెగిటివ్‌గా ముగిశాయి. 1,106 కంపెనీల షేర్లు లాభపడగా.. 101 యథాతథంగా ముగిశాయి. 67 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠానికి జారుకున్నాయి. కాగా, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు సోమవారం మన మార్కెట్ నుంచి నికరంగా రూ.4,336.54 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.

# లైటింగ్ వ్యాపారంలో ఏటా 20% వృద్ధి



హైదరాబాద్ : విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్.. హైదరాబాద్‌లో మైవిప్రోవెర్స్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ షోరూమ్‌ను కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనుజ్ ధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్క్ ప్లేసెస్, ఇతర పారిశ్రామిక విభాగాలకు అవసరమైన సరికొత్త స్మార్ట్ లైటింగ్, సీటింగ్ ఉత్పత్తులను ఇక్కడ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. దేశంలో ఈ తరహా షోరూమ్‌ను ఏర్పాటు చేయటం ఇదే తొలిసారన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశంలో కొత్తగా 6-7 షోరూమ్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ లైటింగ్ వ్యాపారం రూ.1,000 కోట్లుగా ఉందని, ఇది ఏటా 15-20 శాతం వృద్ధి చెందుతూ వస్తోందని అనుజ్ తెలిపారు. కాగా మొత్తం వ్యాపారంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వాటా 15 శాతంగా ఉందన్నారు.

# ఐపీఓల సొమ్ము దుర్వినియోగమవుతోంది



ముంబై: పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) మార్కెట్‌పై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఓల ద్వారా సేకరించిన నిధులను కొన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయన్నారు. ఇలాంటి కంపెనీలు అసలు ఐపీఓ మార్కెట్‌కే రాకుండా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు కట్టడి చేయాలని కోరారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) నిర్వహించిన ఒక సదస్సులో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కాలంలో ఐపీఓలు జారీ చేసిన కొన్ని కంపెనీల షేర్లు వందల రెట్లు సబ్‌స్క్రైబ్ కావడం, భారీ లాభాలతో లిస్టింగ్ కావడం, తర్వాత నీరుగారి పోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సెబీ చీఫ్ బుచ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇలాంటి కంపెనీలను ఆమె 'పంప్ అండ్ డంప్' కంపెనీలుగా వర్ణించారు. దీనికి చెక్ పెట్టేందుకు లిస్టింగ్‌కు ముందే ఐపీఓ షేర్లలో ట్రేడింగ్‌ను అనుమతించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు.అసాధారణ దుర్వినియోగం: భారీ లాభాలతో లిస్టయిన వెంటనే పంప్ అండ్ డంప్ కంపెనీల ప్రమోటర్లు తమ వాటా షేర్లనూ భారీ లాభాలకు విక్రయించడాన్ని గుర్తు చేశారు. ఈ భారీ లాభాలను వారు తమకు సంబంధించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల ద్వారా విదేశాలకు తరలించుకు పోతున్నారన్నారు లేదా వ్యాపార అభివృద్ధి కోసం విదేశాల్లో ఏదో ఒక అల్లాటప్పా కంపెనీని లేదా యాప్‌ను కొనుగోలుకు వినియోగించినట్టు నాటకాలు వేస్తున్నట్టు తెలిపారు. వచ్చే రెండేళ్లలో దాదాపు వెయ్యికిపైగా కంపెనీలు నిధుల సేకరణ కోసం ఐపీఓలు జారీ చేయనున్నాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# 'బ్రాండ్ ఫైనాన్స్'లో భారత ఐటీ దిగ్గజాలు

ఎగుమతుల్లోనే కాదు.. బ్రాండ్ ఫైనాన్సింగ్‌లోనూ భార త ఐటీ కంపెనీలు దూసుకుపోతున్నాయి. బ్రాండ్ ఫైనాన్స్ రూపొందించిన అత్యంత విలువైన ఐటీ బ్రాండ్లలో ఆరు భారత ఐటీ కంపెనీలు టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, హెక్సావేర్ టెక్నాలజీలకు చోటు దక్కింది. ఈ జాబితాలో 40్న బ్రాండ్ వాల్యూ తో అమెరికా ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. భారత్ 36్న బ్రాండ్ వాల్యూతో రెండో స్థానంలో నిలిచింది.

# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్



బిజినెస్ డెస్క్: బంగారం కొనాలనుకునే వారికి గుడ్ న్యూస్. కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు బుధవారం స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. బుధవారం (22-01-2025) ఉదయం 06:30 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.10 తగ్గి రూ.74,640గా ఉంది. 24 క్యారెట్ల గోల్డ్ ధర తులానికి రూ.10 తగ్గి రూ.81,370గా ఉంది. అదే విధంగా హైదరాబాద్, విజయవాడ నగరాల్లో గ్రాముకు రూపాయి చొప్పున తగ్గి 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.74,490 వద్ద కొనసాగుతోంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర గ్రాముకు రూపాయి చొప్పున తగ్గి రూ.81,220గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే స్వల్ప ఊరట లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం రూ.96,500 ఉన్న ధర కిలోకు రూ.100 తగ్గి రూ.96,400 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కేజీకి రూ.100 తగ్గి రూ.1,03,900కు చేరింది.

# నా మొదటి సంపాదన రూ.10,000




అహ్మదాబాద్: ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తన వ్యాపార, పారిశ్రామిక ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీవిత అనుభవాలతోనే ఎవరికైనా వివేకం వస్తుందన్నారు. విజ్ఞానం మాత్రం బాగా చదివితేనే వస్తుందన్నారు. అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసిన అదానీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ జీవిత సత్యాలు చెప్పారు. కాలేజీ మానేసి 16 ఏళ్ల వయసులో కేవలం రైలు టిక్కెట్‌కు సరిపడా డబ్బులతో ముంబై చేరిన తాను ఎన్ని కష్టాలు పడిందీ వివరించారు. చిన్న వయసులోనే బతుకుదెరువు కోసం ముంబై చేరడం, అక్కడ ఒక వజ్రాల ట్రేడింగ్ కంపెనీలో చేరి మూడేళ్లలోనే ఆ వ్యాపారంలోని మెళకువలు ఆకళింపు చేసుకుని వజ్రాల ట్రేడింగ్ కోసం సొంత బ్రోకరేజీ సంస్థను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. ఈ బ్రోకరేజీ వ్యాపారంలో 1981లో 19 ఏళ్ల వయసులో తొలి ట్రేడింగ్‌లోనే రూ.10,000 కమీషన్ సంపాదించిన విషయాన్నీ ఆయన వెల్లడించారు. 'ఒక జపాన్ కొనుగోలుదారుడితో నేను జరిపిన మొదటి ట్రేడింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ తొలి ట్రేడింగ్‌లోనే నాకు రూ.10,000 కమీషన్ లభించింది. అప్పుడు నా వయసు 19 సంవత్సరాలు. ఒక ఔత్సాహిక వ్యాపారవేత్తగా అది నా తొలి ప్రయాణం' అన్నారు.అంచెలంచెలుగా ఎదిగా: ఆ తరువాత అహ్మదాబాద్‌కు తిరిగి వచ్చి తన అన్న కొనుగోలు చేసిన ఒక చిన్న పీవీసీ ఫిల్మ్ ఫ్యాక్టరీ నడపడంలో సహాయ పడడం, 1988లో సొంతంగా అదానీ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థను ఏర్పాటు చేసి, అంచెలంచెలుగా ఎలా వివిధ వ్యాపారాల్లో ఎదిగిందీ అదానీ విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎన్ని అపజయాలు, ఎదురుదెబ్బలు తగిలినా ఎదగాలనే లక్ష్యం నుంచి నీరుగారి పోవద్దని విద్యార్థులను కోరారు. జీవితంలో ఎదగాలని కలలు కనడం సంపన్నులకు మాత్రమే పరిమితమైన సొత్తు కాదన్నారు.

# 92% లోకలైజేషన్ సాధించాం

న్యూఢిల్లీ: కార్ల తయారీలో 92 శాతం లోకలైజేషన్ సాధించామని, 1,200 కీలక విడిభాగాలు దేశీయం గానే తయారుచేస్తున్నామని హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) ప్రకటించింది. విద్యుత్ వాహనాల బ్యాటరీ ప్యాక్‌లను కూడా దేశంలోనే తయారుచేస్తున్నట్టు వెల్లడించింది. మొబిస్ ఇండియా భాగస్వామ్యంతో తాము చెన్నై ప్లాంట్‌లో బ్యాటరీ ప్యాక్‌ల స్థానిక అసెంబ్లింగ్ చేపట్టినట్టు తెలిపింది. ఈ ప్లాంట్‌లో తయారైన బ్యాటరీ ప్యాక్‌తో మార్కెట్లోకి తెచ్చిన తొలి ఈవీ క్రెటా ఎలక్ట్రిక్ అని పేర్కొంది. ఈ స్థానికీకరణ చర్యల వల్ల 2019 నుంచి 67.2 కోట్ల డాలర్ల (రూ.5,678 కోట్లు) విదేశీ మారక ద్రవ్యం ఆదా అయినట్టు కంపెనీ తెలిపింది.క్రెటా ఈవీ ధర రూ.17.99 లక్షలు: హెచ్ఎంఐఎల్ క్రెటా ఎలక్ట్రిక్ కారును మార్కెట్లోకి తెచ్చింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో విడుదల చేసిన ఈ కారు ధర రూ.17.99 లక్షలు. రెండు బ్యాటరీ ఆప్షన్లలో ఇది అందుబాటులో ఉంటుంది. ఒకసారి చార్జింగ్‌తో 51.3 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కారు 473 కిలోమీటర్లు, 42 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కారు 390 కిలోమీటర్లు ప్రయాణిస్తాయి.

# రైతు బంధులో రాబందులు

-మొదటిపేజీ తరువాయి

అయింది. 'రైతుభరోసా' అమలు కోసం ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో వెలుగులోకి వస్తున్న ఇలాంటి వాస్తవాలు ఎన్నో.. రాష్ట్రప్రభుత్వం ఈనెల 26 నుంచి 'రైతుభరోసా' అమలు చేయనున్న నేపథ్యంలో వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు ఈ నెల16 నుంచి ఖమ్మం జిల్లావ్యాప్తంగా యోగ్యత ఉన్న భూముల గుర్తింపునకు సర్వే చేపడుతున్నారు. ఈ సర్వేలో రైతుబంధు అక్రమాలు కుప్పలు తెప్పలుగా బయటపడుతున్నాయిఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా సాగుకు పనికి రాని సుమారు 15 వేల ఎకరాలకు పైగానే రైతుబంధు పథకం వర్తించినట్లు సర్వేలో తేలింది. జిల్లాకేంద్రం సమీపంలోని రఘునాథపాలెం, బల్లేపల్లి, వి.వెంకటాయపాలెం, ధంసలాపురం, అల్లీపురం, కొదుమూరు, ప్రకాశ్‌నగర్, ఇల్లెందు రోడ్, శ్రీనివాసనగర్, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లోనే సాగులో లేని 500 ఎకరాలకు పైగా ఈ పథకం వర్తించినట్లు సర్వేలో వెల్లడైంది.ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలోని ధంసలాపురం ప్రాంతంలో సాగులో లేని సుమారు 250 ఎకరాలకు పథకం వర్తించినట్లు అధికారులు సర్వేలో గుర్తించారు. ఖమ్మం నగరం రోజురోజకూ తన పరిధులను విస్తరించుకుంటున్న క్రమంలో శివారు గ్రామాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో కొందరు వ్యవసాయ యోగ్యమైన వేలాది ఎకరాల భూములను కొందరు రియల్టర్ల కు విక్రయించారు. ఈ క్రమంలో ఆ భూములన్నీ సాగుకు పనికి రాని కన్వెర్టెడ్ భూములుగా మారాయి. ఆ వెంచర్లకు కూడా రైతుబంధు




పథకం వర్తించడాన్ని తాజాగా అధికారులు గుర్తించారు. ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోనే ఎక్కువగా రైతుబంధు పథకం దుర్వినియోగం అయిందని అధికారులు సర్వేలు గుర్తించారు. ఖమ్మం నగర శివారులోని 20 ఎకరాల వెంచర్, ఇటుక బట్టీలు, మట్టిదిబ్బలు, క్వారీలకు పథకం వర్తించింది. ఈ లిస్ట్‌లో కల్యాణ మండపాలు, కోల్డ్ స్టోరేజీలు, వడ్ల మిల్లులు కూడా ఉండడంతో సర్వే అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇలా ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల్లోనే సాగులో లేని సుమారు 500 ఎకరాల భూములకు పథకం వర్తించిందంటే.. ఇక జిల్లావ్యాప్తంగా ఎంత ప్రజాధనం అనర్హుల ఖాతాల్లో జమ అయిందో ఇట్టే అంచనా వేయొచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పక్కాగా సర్వే చేపట్టి, సాగులో ఉన్న భూమలకే రైతుభరోసా వర్తింపజేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతున్నది

# గ్రామసభలను చూస్తే.. ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది

-మొదటిపేజీ తరువాయి

పీకేస్తున్నారు. సత్తుపల్లిలో సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఓడిపోవడంతో ఆ నియోజకవర్గ ప్రజలు ప్రజలు ఎంతో కోల్పోయారు. గ్రామాలు, పట్టణాల్లో కేసీఆర్ హాయంలో జరిగినన్ని పనులు గతంలో ఎప్పుడూ జరగలేదు. మున్సిపాలిటీకి రూ. 50 లక్షలు కేటాయిస్తే గొప్ప అనుకునే పరిస్థితి ఉండేది.. కేసీఆర్ హాయంలో ఆ పరిస్థితి మారి పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.

భవిష్యత్ మనదే. అన్ని వర్గాలలో ఈ ప్రభుత్వంపై అసంతృప్తి ఉంది. సత్తుపల్లిలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే. మళ్ళీ కేసీఆర్‌ను సీఎంను చేసుకునే దాకా విశ్రమించకుండా పోరాడుదాం. ఉమ్మడి ఖమ్మంలో మళ్ళీ బీఆర్ఎస్ విజయకేతనం ఎగురేస్తుంది. సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు 23 మంది బీఆర్ఎస్ నుంచి గెలిస్తే 17 మంది ఇంకా పార్టీలోనే కొనసాగుతుండటం పార్టీ పట్ల వారికున్న విధేయతకు నిదర్శనం. రైతుల సమస్యలపై అధ్యయన కమిటీ వేశాము. రానున్న రోజుల్లో ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై మరింత గట్టిగా పోరాడుదాం. త్వరలోనే సత్తుపల్లి నేతలతో కేసీఆర్ సమావేశమవుతారని కేటీఆర్ తెలిపారు.

రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారు : కేటీఆర్

గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇవాళ ఆగ్రహంతో టెంట్లను కూలగొట్టినట్టే.. రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిస్తారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధ్యయన కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన మంచిరేవులలోని ఆయన నివాసంలో ఈ సమావేశం జరగ్గా.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

నల్లగొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు ఈ నెల 28న అనుమతి ఇచ్చింది. అయితే ఈ రాష్ట్రంలో ప్రజాపాలన



నడుస్తున్నది.. నిరసన చెప్పొచ్చు అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు చెప్పారు. మా చిన్న ధర్నాకే ఆగమాగం అయిపోయి.. చివరికి అనుమతి నిరాకరించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాజ్‌భవన్ ముందు ధర్నా చేయొచ్చట. వందలాది వాహనాలు తిరిగే బిజీ రోడ్డు రాజ్‌భవన్ రోడ్డు.. అక్కడ సీఎం, మంత్రులు ధర్నా చేస్తే ట్రాఫిక్‌కు ఇబ్బంది కాదంట. కానీ మేం నల్లగొండ క్లాక్ టవర్ వద్ద ధర్నా చేస్తే.. ట్రాఫిక్ స్తంభించిపోతుందట. అది అంతర్జాతీయ రహదారి అయినట్టు రాష్ట్రాల మధ్య రాకపోకలు దెబ్బతినే విధంగా ఉందని రిపోర్టు ఇచ్చి నిరాకరించారు. చివరకు హైకోర్టు న్యాయం చేసింది. రైతు మహాధర్నాకు అనుమతి ఇచ్చినందుకు హైకోర్టుకు ధన్యవాదాలు. కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుని రైతుల ఆవేదన, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు.

**6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం..**

ఒక అబద్దాన్ని నిజం చేయడానికి వందసార్లు చెప్తే నిజం అవుతుందనే అపోహలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మేం మీలాగా రేషన్ కార్డు ఇచ్చేందుకు హడావుడి చేయలేదు. పబ్లిషిటి చేయాలనే పిచ్చి కాంగ్రెసోళ్లకు ఉంది. మా ప్రభుత్వ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం. ఏనాడూ కూడా పబ్లిషిటి చేయలేదు. మీ సేవ ద్వారా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చాం. కానీ మేం అసలు రేషన్ కార్డులు ఇవ్వనట్టు కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

**గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు..**

గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సమాధానాలు ఉన్నాయా? ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతుబంధు గురించి ప్రజలు అడుగుతున్నారు. వీటికి సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వద్ద సత్తా లేదు. అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట కోటి 6 లక్షల దరఖాస్తులు తీసుకున్నారు. రేషన్ కార్డు, రైత భరోసా కోసం దరఖాస్తులు తీసుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు తీసుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరి తప్పు ఇది.. ఆ దరఖాస్తులు ఎక్కడ..? ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. ప్రభుత్వం పరిపాలనలో నిమగ్నం కావాలి.. ఇతర కార్యక్రమాలు బంద్ చేయాలి. ప్రజలకు మేలు చేసే విధంగా పని చేస్తే నిరసనలు తప్పుతాయి. లేదంటే నిరసనలు తప్పవు. ఇవాళ గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు.. టెంట్లు కూలగొడుతున్నారు. రేపు ఇదే తీరుగా కొనసాగితే ఏదో దశలో ప్రజలు తిరస్కరిస్తారు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు..**
**మా ప్రయారిటీ ఫార్మర్..**

ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు పడకేశాయని దేశమంతా అంటోంది. క్రైమ్ రేట్ పెరిగింది. హోం మంత్రి లేరు. సీఎం కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెడుతున్నారు. వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు.. మా ప్రయారిటీ ఫార్మర్. ఎవరేం అనుకున్నా.. మేం రైతుల పక్షాన పోరాటం చేస్తాం. రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

-మొదటిపేజీ తరువాయి

ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టు కునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

నల్గొండ బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. తమ మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అయితే పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు మహాధర్నాకు అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం జనవరి 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కిడ్నీ దందా నడుపుతున్న ఆస్పత్రి సీజ్.. యజమాని అరెస్ట్

**హైదరాబాద్** : నగరంలో కిడ్నీ రాకెట్‌ను నడుపుతున్న అలకనంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. ఆరు నెలల నుంచి కిడ్నీల దందా జరుగుతున్నట్లు అధికారులు తేల్చారు. ఇప్పటికే కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుగుతున్న సమయంలో ఒక మహిళ మృతి చెందింది. అయితే ఈ విషయం బయటకు రాకుండా హాస్పిటల్ యాజమాన్యం నొక్కి పెట్టింది. ఎటువంటి అనుమతులు లేకుండానే హాస్పిటల్ యజమాని సుమంత్ ఆరు నెలల నుంచి ఈ కిడ్నీ దందాను నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో సుమంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమంత్‌కు సహకరించిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యూరాలజిస్టులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హాస్పిటల్ పెట్టినప్పటి నుంచి ఎన్ని కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగాయి అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిజా నిజాలు తెలుసుకునేందుకు కమిటీని నియమించింది ప్రభుత్వం. నెఫ్రాలజిస్ట్, న్యూరాలజిస్ట్‌లతో కలిపి ఉస్మానియా మాజీ సూపరింటెండెంట్ నాగేందర్ నేతృత్వంలో కమిటీని హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కమిటీ సభ్యులు.. అలకనంద హాస్పటల్‌ను పరిశీలించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అయితే హాస్పిటల్ సీజ్‌లో ఉండటంతో గాంధీ ఆస్పత్రికి కమిటీ సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఆస్పత్రిలో జనరల్ ఫిజీషియన్, సాధారణ శస్త్ర చికిత్సల నిర్వహణకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ కిడ్నీ మార్పిడి దందాను మొదలుపెట్టారు. ఆస్పత్రి నిర్వాహకుడు సుమంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కిడ్నీ మార్పిడి చేసి పరారైన వైద్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**గుట్టు చప్పుడు కాకుండా కిడ్నీ మార్పిడి...**

కాగా.. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆస్పత్రిలో గత కొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నట్లుగా ఇప్పటికే నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక అపరిచిత వ్యక్తి నుంచి వైద్యశాఖ అధికారులకు ఫోన్ కాల్ వెళ్లింది. ఇందులో భాగంగా అలకనంద ఆస్పత్రిలో రహస్యంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరుగుతోందని వైద్యశాఖ అధికారులకు సమాచారం అందింది. వెంటనే డీఎన్‌హెచ్‌వోతో పాటు పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. అదే సమయం కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగిన తర్వాత ఇద్దరు పేషంట్లు, వారితో వచ్చిన వారు అక్కడే ఉండటంతో వెంటనే వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరికి సంబంధించి కిడ్నీలను వేరే వ్యక్తులకు అమర్చినట్లు గుర్తించిన పోలీసులు వెంటనే ఆస్పత్రిని సీజ్ చేశారు.

# హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కొత్త టెక్ సెంటర్

-మొదటిపేజీ తరువాయి

కాగా దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ చర్చలు జరిపారు. వచ్చే నెలలో హైదరాబాద్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి హెచ్‌సీఎల్ గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది.ఈ హెచ్‌సీఎల్ కొత్త సెంటర్ ఏర్పాటుతో దాదాపు 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు రానున్నాయి.

**తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి**

హైదరాబాద్‌లో రూ.10 వేల కోట్ల భారీ పెట్టుబడికి 'కంట్రోల్ ఎస్' ముందుకు వచ్చింది. 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. దీంతో తెలంగాణలో 3,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. మంత్రి శ్రీధర్ బాబు, 'కంట్రోల్ ఎస్' సీఈవో శ్రీధర్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ డేటా సెంటర్ రాష్ట్రంలో మరో మైలురాయి కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

**యూనీలీవర్‌తో బోణీ**

కాగా దావోస్‌లో పెట్టుబడుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం బోణీ కొట్టింది. విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో రెండు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యూనీ లీవర్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామనిబీ సీసా మూతలు ఉత్పత్తి చేయడానికి కొత్త తయారీ యూనిట్ పెడతామని ప్రకటించింది. యూనీ లీవర్ ఉత్పత్తులు ఎక్కువగా ద్రవ రూపంలో సీసాల్లో అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం బాటిల్ క్యాప్‌లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే సీసా మూతలను ఉత్పత్తి చేస్తే దిగుమతి అవసరం ఉండదని కంపెనీ తెలిపింది. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన యూనీ లీవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, కామారెడ్డి జిల్లాలో తగిన స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. పెట్టుబడుల ఆకర్షణకు ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్లో యూనీ లీవర్ సీఈవో హీన్ షూ మేకర్, చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ దిగ్గజ కంపెనీగా యూనీలీవర్‌కు పేరుంది. మన దేశంలో హిందుస్థాన్ లీవర్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలను సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహాలను తెలిపారు. దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ తెలంగాణ వారధిగా ఉంటుందని, అనుకూల వాతావరణంతోపాటు తూర్పు, పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందని, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలమని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2050 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళిక ప్రపంచంలో అత్యుత్తమంగా అందరినీ ఆకర్షిస్తోందన్నారు. దాంతో, తెలంగాణలో వ్యాపారాల విస్తరణకు, కొత్త యూనిట్ ఏర్పాటుకు యూనీ లీవర్ ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంవో ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పెట్టుబడుల ప్రోత్సాహ విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడులు**

తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ప్రైవేటు రంగంలో తొలి అంతరిక్ష ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కైరూట్ కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన దావోసలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్‌ను స్కైరూట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంపై సీఎం రేవంత్ ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. స్కైరూట్‌తో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెబుతుందన్నారు. త్వరలోనే హైదరాబాద్‌ను ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తె లంగాణలో పెట్టుబడులు పెట్టడం తమకు సంతోషంగా ఉందని స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన అన్నారు. తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామన్నారు.


పారిశ్రామికవేత్తలతో చర్చలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సదస్సులో వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. కృత్రిమ మేధ (ఏఐ)తో కూడిన ఉత్పత్తుల్లో ప్రపంచ ఖ్యాతిగాంచిన కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న సాంబానోవా కంపెనీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూలేతో చర్చలు జరిపారు. ప్రధానంగా తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. కంపెనీతో చర్చలు సానుకూలంగా ముగిశాయని, త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు తెలిపాయి.

**మెఘా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు**


తెలంగాణ ప్రభుత్వంతో మెఘా ఇంజనీరింగ్ కంపెనీ 3 కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేసింది. దావోస్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మెఘా కంపెనీ ఎండీ పీవీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.11 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. నిర్మాణ దశలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత మరో 250 మందికి అదనంగా ఉద్యోగాలు లభిస్తాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 లక్ష్య సాధనలో పాలుపంచుకునేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు మెఘా కంపెనీ అధినేత ప్రకటించారు.

# సన్నీడియోల్-గోపీచంద్ మూవీ కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు !




టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## ఏసుబాయిగా రష్మిక మందన్నా..




పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు.


ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆ రెండు క్షణాలకే భయపడతాను..

మాధవన్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఆయన నటించిన 'హిసాబ్ బరాబర్' (జీ5 వేదికగా విడుదల సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. తను నటించిన సినిమా రిలీజ్ అవుతుందంటే ఇప్పటికీ ఎంతో భయపడతానని అన్నారు. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు. ఇదే వేదికపై ఓటీటీల (%ుు వీశీజఱవం%) గురించి మాట్లాడారు."ఒక్కోసారి కథ ఆధారంగా నిడివి ఎక్కువ ఉన్న కంటెంట్ చేయాల్సి వస్తుంది. వాటిని థియేటర్‌లో విడుదల చేయలేం. ఇప్పటివరకు ఓటీటీలో వచ్చిన నా ప్రాజెక్ట్‌లన్నీ మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి. కొని సిరీస్‌లు అయితే ఎనిమిది ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి. అలాంటి కథను తగ్గించి థియేటర్‌లో విడుదల చేయలేం కదా.. ఇప్పుడు 'హిసాబ్ బరాబర్' (%ఎఱఝుఎ దీఘతీఘఝతీ%) కూడా అలాంటి కథే. అందుకే ఓటీటీలో విడుదల చేస్తున్నాం" అని అన్నారు. మాధవన్ హీరోగా అశ్వినీధీర్ తెరకెక్కించిన చిత్రం 'హిసాబ్ బరాబర్'. ఇందులో ఆయన నిజాయితీ గల టికెట్ కలెక్టర్ పాత్రలో నటించారు. ఈ నెల 24 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది.



## నాగ చైతన్య నెక్ట్స్ సినిమా.. విలన్ ఫిక్స్



నాగచైతన్య 'తండేల్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. ఆ తరవాత కార్తీక్ దండు సినిమా మొదలు కానుంది. 'విరూపాక్ష'తో అందరి దృష్టినీ తన వైపు తిప్పుకొన్నారు కార్తీక్ ఇప్పుడు నాగచైతన్య కోసం ఓ థ్రిల్లర్ కథ సిద్ధం చేసుకొన్నారు. ఆర్టిస్టులు, టెక్నికల్ టీమ్ సెలక్షన్‌లో చిత్రం బృందం బిజీగా ఉంది. కథానాయికగా చాలా పేర్లు వినిపిస్తున్నాయి. పూజా హెగ్డే, శ్రీ లీల , మీనాక్షి చౌదరి ఇలా చాలా పేర్లే వినిపిస్తున్నాయి. మీనాక్షి లేదంటే.. శ్రీలీల ఖరారు కావొచ్చని తెలుస్తోంది. అలాగే టైటిల్ విషయంలోనూ చర్చ జరుగుతోంది. 'వృష కర్మ' అనే పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తాజాగా విలన్ కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈసారి చైతూ కోసం బాలీవుడ్ విలన్ ని రంగంలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పర్ష్ శ్రీవాత్సవ ఇప్పుడు చైతూతో ఢీకొట్టతున్నాడు. 'బాలికా వధూ" సీరియల్‌తో బాలీవుడ్ దృష్టిని ఆకట్టుకొన్నాడు శ్రీవాత్సవ. ఆ తరవాత 'లా పతా లేడీస్'తో ప్రేక్షకులకి' మరింత దగ్గరయ్యాడు. తనకు దక్షిణాదిన ఇదే తొలి సినిమా. త్వరలోనే లుక్ టెస్ట్ కూడా జరగబోతోంది. విలన్ పాత్ర రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా ఉండబోతోందని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు ఇన్ సైడ్ వర్గాల టాక్. త్వరలో పూర్తి వివరాలు బయటకు వస్తాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332